వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
శుక్రవారం 02, సెప్టెంబర్ 2022 | 16 పేజీలు



## మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు




# కొలువుదీరిన.. గణనాధులు



**దూపదీప నైవేద్యాలతో ఏకదంతునికి పూజలు**



మట్టి విగ్రహాలకు జై కొట్టిన భక్తులు

వాడ వాడల్లో వెలిసిన అందంగా అలంకరించిన మండపాలు

వినాయక చవితి పర్వదినాన సుందరంగా అలంకరించిన మండపాల్లో గణనాధులు వాడవాడలా కొలువుదీరారు. బొజ్జ వినాయకులను అత్యంత భక్తి శ్రద్ధలతో ఇంటింటా నిలిపిన భక్తులు తొలి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు రకాల పిండి వంటలను చేసి దూపదీప నైవేథ్యాలను ఏకదంతునికి అందజేశారు.

వివరాలు లోపలి పేజీల్లో





2 లో..

# పంట నష్టపరిహారమేదీ..?

గతంలో ప్రకృతి వైపరిత్యాల వల్ల కలిగిన పంట నష్టానికి సంబంధించి నష్టాన్ని అంచనా వేసి రెండు మూడు నెలల్లోనే ప్రభుత్వాలు పంట నష్టపరిహారాన్ని అందించి రైతులకు ఊరట నిచ్చేవారు. కాగా తెలంగాణ స్వరాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో ప్రకృతి వైపరిత్యాల కారణంగా పంట నష్టపోతున్న అన్నదాతలకు కేసిఆర్ ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లిస్తామని ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితం అయ్యాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ

9 నెలలు గడిచిపాయే.. పరిహారం రాకపోయే

మంత్రులు, ఎమ్మెల్యేల మాటలు నీటి మూటలేనా...?

అన్నదాతకు అందని ద్రాక్షగా నష్టపరిహారం..!





## అంతు చిక్కని తాబేలు రహస్యం!




-తాడిచర్లలో నక్షత్ర తాబేలు కలకలం
-కోట్లు కురిపిస్తాయని అంచనా వేసుకుంటున్న వైనం
-గ్రామంలో కొంత మంది విక్రయించినట్లు సమాచారం

చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు




## అర్హులందరికీ ఆసరా పెన్షన్లు : మంత్రి ఎర్రబెల్లి

పెద్దవంగర, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

తెలంగాణ రైతుల మెడమీద కత్తి పెట్టి మోటర్లకు మీటర్లు బిగిస్తారా, ఎనిమిదేళ్ల పాలనలో కేంద్రం ఏ రంగానికి మేలు చేయలేదని పంచాయతీ రాజ్ అండ్ ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. గురువారం గట్లకుంట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరైన 85 మంది లబ్ధిదారులకు మంజూరైన




## పత్తి పంటను ధ్వంసం చేసారు..

గూడూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని బొల్లెపెల్లి శివారులోని పోడు భూముల్లో రైతులు సాగు చేసుకుంటున్న పత్తిపంటను ధ్వంసం చేసిన సంఘటన వివాదాస్పదమైంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పోడుభూముల సాగు విశయంలో పోడు రైతులకు, అటవీ అధికారులకు మధ్య

అటవీ అధికారులపై పోడురైతుల ఫిర్యాదు

తమకు సంబంధం లేదంటున్న ఎఫ్ఆర్వో

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

# ఈ పాపం ఎవరిది ...?

**(మొదటి పేజీ తరువాయి..)**

వరంగల్, ఖమ్మం జిల్లాల గుండా ప్రవహించి భద్రాచలం దిగువన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి ప్రవేశించి అంతర్వేది వద్ద బంగాళాఖాతంలో సంఘమిస్తుంది. ఈ పవిత్ర గౌతమీనది 1465 కిలోమీటర్ల పొడువునా అనేక ఉపనదులను కలిగి భద్రాచలం వద్ద గౌతమీ గోదావరిగా పేరుగాంచింది. ఇంతటి పవిత్రమైన గౌతమీ గోదావరి నది ఒడ్డున భక్తరామదాసుచే నిర్మించబడిన పుణ్యక్షేత్రమైన శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించి అనంతరం స్వామివారిని దర్శించుకుని తరిస్తారు. అంతటి పవిత్రమైన గోదావరి నేడు కాలకోట విషంగా మారుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. గోదావరి కరకట్టపై నిర్మించిన స్లూయిస్‌ల ద్వారా భద్రాచలంలోని మురికినీరు, గృహవసరాల్లో ఉపయోగించిన వ్యర్ధజలాలు, డ్రైనేజీల ద్వారా ప్రవహించి స్లూయిస్‌ల వద్దకు చేరుతాయి. అట్టి స్లూయిస్‌ల నుండి గోదావరి నదిలో వ్యర్ధజలాలు కలుస్తున్నాయి. అయితే ఇటీవల సంబంధించిన గోదావరి వరదలకు భద్రాచలం పట్టణం ముంపుకు గురికాకుండా స్లూయిస్‌లను మూసివేసి వ్యర్ధజలాలను, వర్షపు నీటిని ప్రత్యేక మోటార్‌ల ద్వారా గోదావరి నదిలోనికి డంప్ చేస్తున్నారు. గోదావరి వరదలు తగ్గి సుమారు నెల రోజులు కావస్తున్న నేటికి గోదావరి స్నానాల రేవు వద్ద మెట్ల ప్రాంతాలు, నది ఒడ్డున ఉన్న దేవాలయాలు గోదావరి బురదతో నిండి ఉండడం స్థానిక అధికారుల నిర్లక్ష్యానికి, పని వైఖరికి అద్దం పడుతుంది. విస్తా కాంప్లెక్స్ వద్ద ఉన్న స్లూయిస్‌లోని వ్యర్ధజలాలను మోటార్ల ద్వారా స్నానాల రేవుకు పక్కనే ఉన్న మెట్లపై డంప్ చేయడం వలన చెడు వాసనతో కూడిన వ్యర్ధజలాలు మెట్లపై ప్రవహిస్తూ భక్తులు స్నానం చేసే ప్రాంతానికి అతిసమీపంలో గోదావరిలో కలుస్తుండడంతో భక్తులు తీవ్ర నిరాశకు గురై ఆందోళన చెందుతున్నారు. రామాలయానికి వచ్చే వందలాది మంది భక్తులు నేటికి గోదావరి స్నానాల రేవు వద్ద ఉన్న వ్యర్ధజలాల కలయికను, పారిశుధ్యాన్ని చూసి పుణ్యస్నానం చేయలేక తీవ్ర నిరాశతో వెనుతిరుగుతున్నారు. ఈ పాపం ఎవరిదని ... ఎవరిని నిందించాలో తెలియక .. ఎవరికి చెప్పుకోవాలో తెలియక అసంతృప్తితో రామయ్యను దర్శించుకుని రామా .. ఏమీ ఈ పరీక్ష .. నీ దర్శనార్ధం వచ్చిన భక్తులకు పుణ్యస్నానం ఆచరించే భాగ్యం ఎప్పటికి కలుగుతుందని సాక్షాత్తు ఆ శ్రీరాముడినే వేడుకుంటున్నారు.

**-గోదావరి అంటే పంచాయతీ అధికారులకు చులకన..**

**ఇరిగేషన్ శాఖకు నిర్లక్ష్యం ..?**

**-డంప్‌యార్డ్ వ్యర్థాలతో దుర్వాసన వెదజల్లుతున్న గోదావరి నదీ తీరం**

భద్రాచలంలోని పంచాయతీల ద్వారా సేకరించిన వ్యర్థాలను రామాలయానికి, గోదావరి స్నానాల రేవుకు అతి సమీపంలో కరకట్టపై డంప్ చేయడం వలన కరకట్ట ప్రాంతం మురికి కూపన్‌గా మారి దుర్వసన వెదజల్లుతున్నది. ఆసుపత్రి నుండి సేకరించిన వ్యర్థాలను, పట్టణంలో మరణించిన జీవాలను, చెత్తా, చెదారం, ప్రతి రోజు టన్నుల కొలది వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది గోదావరి కరకట్ట ప్రాంతంలో డంప్ చేయడం ఇట్టి డంప్ చేసిన వ్యర్థాలలో పందులు నివాస యోగ్యాలుగా మారడం, అంతేకాకుండా ఇట్టి వ్యర్థాలలోని కాగితాలను, పశువులు తినడం వంటి వాటి వలన అవి ప్రాణాపాయ స్థితికి చేరడం వంటి వాటితో గోదావరి నది అత్యంత అపవిత్రమై కాలకోట విషమంగా మారుతుంది. వీటికి తోడు ఐటీసీ పీఎస్‌పీడీ వారి పరిశ్రమలో వచ్చే ఫ్లయాష్ (బూడిద)ను గోదావరి కరకట్టకు ఇరువైపులా డంప్ చేసి గోదావరి గర్భంలోనికి రహదారి మార్గాలను నిర్మించడం వలన ఇట్టి బూడిదతో గోదావరి నది అత్యంత దుర్భర స్థితికి చేరుకుంది. ఇంతటి దారుణాలు జరుగుతున్న ఇటు కాలుష్య నియంత్రణ అధికారులు కానీ, ఇరిగేషన్ అధికారులు కానీ, పంచాయతీ అధికారులు కానీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం. ఇప్పటికైనా గోదావరి నదిపై జరుగుతున్న కాలుష్యాన్ని నిర్మూలించి పవిత్రమైన గోదావరి నీటిని ఇటు భద్రాచలం ప్రజలకు తాగునీటిగాను, అటు రామభక్తులకు పవిత్ర పుణ్యస్నానమాచరించే ప్రసిద్ధ జలాలుగాను అందించాలని, హిందూ ధార్మిక సంస్థలు కోరుతున్నాయి. వీటిపై అదికారులు తక్షణమే స్పందించకపోతే పెద్ద ఉద్యమం చేపడతామని విశ్వహిందూ పరిషత్ నాయకులు హెచ్చరిస్తున్నారు.

# పామాయిల్ మొక్కల మాటున నయవంచన

**మొక్కలిస్తామంటూ మోసం :**

దమ్మపేట మండలం జమేదారు బంజర గ్రామానికి చెందిన ఆరుగురు గిరిజన రైతులు ఈ మోసంలో చిక్కుకున్నారు. వీళ్ళు తమ పొలాల్లో పామాయిల్‌ని సాగుచేసే ఉద్దేశ్యంతో..,మొక్కలకోసం ప్రయత్నిస్తున్న దశలో హైద్రాబాద్ దగాకోర్ కంపెనీ ఏజంట్లు తగిలారు. ఒక్కో మొక్కకి రూ.350 చెల్లిస్తే కేవలం పదిరోజుల్లో పనిచేసిపెడతామని సదరు దొంగలు నమ్మబలి కి..,ఈ పేదలనుంచి రూ.1.30లక్షలను కట్టించుకున్నారు. ఇదే ఏడాది మే నెల 18 న ఈ పేమెంట్లు జరిగాయి. జూన్-1 కల్లా నేరుగా ఫీల్డ్‌లోకి మెటీరియల్‌ని దింపేస్తామని చెప్పారు. కానీ ఆ గడువు ముగిసిపోయినా సీడ్‌లింగ్స్ రాకపోవడంతో..,కంపెనీ ఏజంట్లమీద బాధిత రైతులు వత్తిడి పెంచారు. చివరికి ఇది భరించలేని కంపెనీవాళ్ళు చేతులెత్తేశారు. మీకు అంత కంగారుగా ఉంటే మీ డబ్బు మీరు వాపస్ తీసుకోమంటూ ఆ జమేదారుబంజర్ రైతుల పేరుతో బ్యాంకు చెక్కులను స్పీడ్‌పోస్ట్ ద్వారా పంపారు. హైద్రాబాద్ హైటెక్‌సిటీలోని ఓ జాతీయ బ్యాంకుకు చెందిన "పోస్ట్ డేటెడ్" చెక్కులివి. 15.11.2022 తేదీతో ఉన్న ఈ చెక్కులు మరి ఆ తేదీకి హానర్ అవుతాయా లేదా అనే విషయాన్ని ఇప్పుడే చెప్పలేముకానీ..,ఇకవేళ నిజంగా డ్రా అయినా కూడా అసలీవిధానమే తప్పుకదా. ఏదైతే ఈ కంపెనీ ఉన్నదో దీనికి ప్రభుత్వ పరంగా ఎలాంటి అనుమతులూ లేవని తెలుస్తున్నది. అలాంటప్పుడు వాళ్ళు పామాయిల్ మొక్కలను ఎక్కడ పెంచుతున్నారు ? వాళ్ళ నర్సరీకి తెలంగాణా సర్కార్ నుంచి లైసెన్సులున్నాయా లేదా ? ఇదేమీ తెలియకుండానే అడ్డగోలుగా ఏవో మొక్కలు సరఫరా చేసేస్తే ఇది అక్రమం కదా. ఎందుకంటే ప్రభుత్వ అజమాయిషీలో సప్లయ్ చేసే సీడ్‌లింగ్స్‌కి ఒక అక్కౌంట్‌బిలిటీ ఉంటుంది. క్రమ పద్ధతిలో శాస్త్రీయంగా వాటిని పెంచడం, చివరిగా క్వారెంటైన్ టెస్ట్‌లు జరపడం, ఇలా ఒక ప్రక్రియ జరుగుతుంది. తద్వారా జన్యుపరమైన నాణ్యత రైతుకి అందుతుంది. అందువల్ల రైతులు తమ పొలాల్లో పెంచుకునే మొక్కల విషయంలో వాళ్ళకి భరోసా ఉంటుంది. నాలుగైదేళ్ళు కష్టపడి మొక్కలను పెంచాక తీరా ఆ మొక్కలు ఫలాలను ఇవ్వకపోతే అప్పుడు ఈ నష్టానికి బాధ్యులెవరు ? పామాయిల్ చట్టంలో కూడా ఇదే ఉంది. ఎవడుపడితే వాడు మొక్కలు పెంచేసి రైతులకు ఇవ్వకూడదు. మరి ఇలాంటి పరిస్థితుల్లో ఎవడో ముక్కుమొహం లేని కంపెనీ వాడు వచ్చి..,స్థానిక రైతుల్ని మభ్యపెట్టి వాళ్ళనుంచి ఒక్కో మొక్కకు రూ.350 వసూలు చేసి..,నిజంగా అంట్లు ఇచ్చినా వాటి నాణ్య తకు ఎవడు సమా ధానం చెబుతాడు ? ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో సబ్సిడీ మీద ఒపక్కన మొ క్కకు కేవలం రూ.29 తీసుకుని నాణ్యమైన సరుకు ఇస్తుంటే..,రైతులు కూ డా తొందరపడి ఈవిధంగా దొంగ కంపెనీలను ప్రోత్సహించడం సరికా దనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. బాధితులు ప్రభాతవార్తకు విష యాన్ని చెప్పబట్టి అక్రమం బయటపడింది. బయటకు రాకుండా ఇంకా లోలోపల ఇలాంటి దోపిడీలు ఇంకెన్ని జరుగుతున్నాయో కూడా అను మానమే. దీనిపై ఆయిల్‌ఫెడ్ ఉన్నతాధికారులు దృష్టిపెట్టి..,హైద్రాబాద్ బేస్డ్‌గా పనిచేస్తున్న ఆ కంపెనీకి మొక్కలు ఎలా సమకూరు తున్నాయో..,అసలు దాని మూలాలేమిటో నిబద్ధతతో విచారణ చేయాల్సిన అవసరం ఉన్నది.

**వరంగల్ నుంచి దోపిడి :**

ఇదిలా ఉంటే..వరంగల్ జిల్లాలోని ఓ అధికారిక నర్సరీ నుంచి ఆంధ్రాకు పెద్దఎత్తున పామాయిల్ మొక్కలు తరలిపోతున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఆ ప్రాంతంలో వీటికి విపరీతమైన డిమాండ్ ఉండటంతో.., ఆక్కడి కొన్ని ప్రైవేటు కంపెనీల పరిధిలోని రైతులకు వీటిని సరఫరా చేస్తున్నట్లు తెలుస్తున్నది. తెలంగాణాకు చెందిన ఓ అధికారి ప్రభాతవార్తతో మాట్లా డుతూ..,పరిస్థితి చాలా దారుణంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల ఒక్కో మొక్కకు గరిష్ఠంగా రూ.1200 కూడా కలెక్ట్ చేస్తున్నారని, నేరుగా తెలంగాణా భూభాగంనుంచి నిర్భయంగా దర్జాగా రవాణా చేస్తున్నారని ఆయన వెల్లడించారు. నెలకు రూ.10కోట్లకు పైగా దొంగ వ్యాపారం సాగుతున్నట్లు తెలుస్తున్నది. ఇది క్షమించరాని కుంభ కోణం. ఎందుకంటే ఆ అధికారిక నర్సరీ నిర్వహణకు తెలంగాణా ప్రభుత్వ ఖజానా నుంచి సబ్సిడీ అందుతుంది. ఒకరకంగా ఇది తెలంగాణా పామాం ఋల్ రైతుల శ్రమకూడా. ఐతే ఆయా ప్రాంతాల్లో కొత్తగా పామాయిల్‌ని పండించేందుకు రైతాంగం అంతగా ఆసక్తిని కనపరచకపోవడంతో..,తీరా పెంచిన మొక్కలను ఏం చేసుకోవాలో తెలియని గందరగోళంలో..,ఆం ధ్రా అవసరాలు వీళ్ళకి కాసులు కురిపిస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. అంటే తెలంగాణా సొమ్ములతో సదరు పెద్దలు ఇలా కోట్లు దండుకుంటు న్నారన్నమాట. ఇవేవీ ఊహాగానాలు కావు. పక్కా సమాచారం. ఆం ధ్రాకు తరలిపోతున్నమాట యదార్థం. కోటానుకోట్లు దండుకుంటున్న మాట వాస్త వం. కట్టడిచేసేవాడెవడు. ఈ దారుణాలు ఇలా కొనసాగాల్సిందేనా. ఈ రెం డు అంశాలకు సంబంధించి సమగ్ర ఆధారాలతో రేపటినుంచీ సీరియల్‌గా ఇవ్వడం జరుగుతుంది.

# పాఠశాలలో వెలగని పొయ్యిలు

**చంద్రుగొండ, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:**

మండలంలో కొన్ని నెలలుగా మిడ్ డే మిల్స్ బిల్లులు రాకపోవడంతో లక్షల్లో అప్పులు పేరుకుపోయి చేసేదేమీ లేక మిడ్ డే మిల్స్ వర్కర్లు గత రెండు రోజుల క్రితమే ఒకటో తేదీ నుంచి వంట బంద్ చేస్తున్నట్లు ప్రభాతవార్త పత్రికలో శీర్షిక వచ్చిన విషయం పాఠకులకు విధితమే. అన్నట్లుగానే మండలంలో దాదాపు అన్ని పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం వండుతున్న వర్కర్లు అందరూ వంట మానేసి చంద్రుగొండ సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో మిడ్ డే మిల్స్ బిల్లులు వెంటనే చెల్లించాలని, రోడ్డుపై నిరసన తెలుపుతూ స్థానిక ఎంఈవో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఇదిలా ఉండగా మండలంలోని అన్ని పాఠశాలల్లో మద్యాహ్న భోజనం వండటం మానేయడంతో ఉపాధ్యాయులు ముందుగానే విద్యార్థులకు సమాచారం తెలిపారు. కొందరు ఉపాధ్యాయులకు విద్యార్థులకు సమాచారం తెలకపోవడంతో రోజుమాదిరిగానే విద్యార్థులు స్కూల్‌కు రావడం, మిడ్ డే మిల్స్ వర్కర్స్ బంద్ చేయడంతో చేసేదేమీ లేక స్కూల్ ఉపాధ్యాయులు వంట మనిషి అవరతామెత్తి వంట చేస్తున్నారు. విషయం తెలుసుకున్న మిడ్ డే మిల్స్ వర్కర్లు వండుతున్న వంటలను సైతం అడ్డుకొని పొయ్యిల మీద ఉన్న వంటలు సైతం దించివేశారు. బిల్లులు రాక ఏడాది గడుస్తున్న అప్పులు ఇచ్చిన వాళ్ల నిలదీస్తున్న బిల్లులు చెల్లించాలని దీక్షలు చేస్తుంటే మీరు ఇట్లా చేయడం తగదంటూ ఉపాధ్యాయులను వర్కర్లు హెచ్చరించారు. ఈ తతంగం అంతా ఆధునిక సీపీఎస్ పాఠశాలలో చోటు చేసుకుంది. ఈలోగా మద్యాహ్న భోజనం కోసం పిల్లలు తమ ప్లేట్లుతీసుకొని అన్నం కోసం ధీనంగా ఎదురుచూస్తున్న తీరును చూస్తే ఆ చిన్నారులను చూసిన పలువురు చలించి పోయారు. అందరూ ఆ విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్‌తో సమాచారం అందించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు అన్నం తీసుకొచ్చి తమ పిల్లలకు తినిపిస్తూ మరికొందరు పిల్లలు అన్నం కోసం ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల అభం శుభం తెలియని చిన్నారులు అర్ధాకలతో అక్షరాలు నేర్చుకుంటూ కొందరు స్కూల్‌లోనే ఉన్నారు. మరికొందరు తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్లి అన్నం పెట్టి తీసుకొచ్చారు. తమకు బిల్లులు చెల్లించేంత వరకు వంట చేసేది లేదంటూ మద్యాహ్న భోజన వర్కర్లు స్పష్టం చేశారు.

**ఈ విషయంలో ఎంఈవోను వివరణ కోరగా...**

మండలంలో మిడ్ డే మిల్స్ బిల్లులు పేరుకుపోయిన మాట వాస్తవమేనని, అందులో ఒకటో తేదీ నుంచి వంట బంద్ చేస్తామని పత్రికా ద్వారాతమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. అన్నట్లుగానే బంద్ చేయడం జరిగిందనానరు. అదే పనిమీద జిల్లా అధికారుల వద్ద ఎండి సమస్యను పరిష్కరించి ఆలోచించి మరో రెండు మూడు రోజుల్లో ఖచ్చితంగా బిల్లులు చెల్లిసేత్తమని వారికి ఆయన హామీ ఇచ్చారు. నేటి నుంచి పాఠశాలలో మద్యాహ్న భోజనంవండి పెట్టాలని తెలిపారు. ఇప్పటికే నిధులు విడుదల చేశారు. అందులోనే మండలానికి సంబంధించిన పెండింగ్ బిల్లులన్నీ దగ్గరుండి నివేదిక పంపించినట్లు చెప్పారు.

# కొడవళ్ల కోత

**(మొదటి పేజీ తరువాయి..)**

లేదన్న రీతిలో ఎర్రపార్టీలు తమ భవిష్యత్ నిర్ణయాన్ని చెప్పకనే చెప్పేయడంతో కలిసి నడవడం ఖాయమైపోయింది. అయితే ఈ పొత్తులు తెలంగాణ వ్యాప్తంగా పెద్దగా ప్రభావం చూపలేకపోయినా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాత్రం ఉభయ కమ్యూనిస్టులదే పైచేయి కానుంది. ఖమ్మం జిల్లాలో బలమైన పునాదులు కలిగిన కమ్యూనిస్టు పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా ఎలా ఉన్నా స్థానికంగా సగానికి పైగా సీట్ల కోసం పట్టుబట్టి అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉభయ కమ్యూనిస్టులు కోరే స్థానాల్లో పాలేరును సిపిఎం, కొత్తగూడెం సిపిఐకి కేటాయించకుండా పొత్తుల ప్రక్రియ ముందుకు సాగే అవకాశాలు లేకపోవడంతో ఈ స్థానాలపై స్థానిక టీఆర్‌ఎస్ నేతలు ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. వీటితో పాటు భద్రాచలం, మధిర స్థానాలకోసం సిపిఎం, పినపాక, వైరా స్థానాలకోసం సిపిఐ పార్టీలు పట్టుబట్టే అవకాశాలు ఉండగా ఇక్కడ కూడా ఒక్కొక్క స్థానాన్ని అయినా టీఆర్‌ఎస్ వదులుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. దీంతో మొత్తంగా 10లో నాలుగు స్థానాలు కమ్యూనిస్టులకు ఖరారు చేయడానికి కూడా టీఆర్‌ఎస్ వెనుకడుగు వేసే పరిస్థితి కనిపించటం లేదు. రాష్ట్రంలో నానాటికీ చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఓటు బ్యాంక్ మాట ఎలా ఉన్నా బిజెపి విమర్శను ఎప్పటికప్పుడు తిప్పికొట్టడంలో కామ్రేళ్ళ అవసరం టీఆర్‌ఎస్‌కు అనివార్యంగా మారింది. జాతీయ స్థాయిలో బిజెపికి ధీటుగా కాస్తో కూస్తో కమ్యూనిస్టులే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొడుతున్న నేపథ్యంలో టీఆర్‌ఎస్ ఈ పార్టీలను తమ పార్టీకి కంచెగా భావిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో వారి డిమాండ్స్ తీర్చటానికి ఒక మెట్టు దిగటానికి కూడా టీఆర్‌ఎస్ సిద్ధంగానే ఉన్నట్లు కనబడుతోంది. మొత్తంగా ఈ స్నేహం రానున్న ఎన్నికల నాటికి ఉమ్మడి ఖమ్మం జిల్లాపైనే సీట్ల పరంగా తీవ్ర ప్రభావం చూపనుంది. టీఆర్‌ఎస్ పార్టీలో నేతల నడుమ వర్గ విభేధాలు, కొందరు సిట్టింగ్‌లపై అవినీతి ఆరోపణలు వెరసి టీఆర్‌ఎస్ కూడా కమ్యూనిస్టులను ముందుపెట్టి స్వకార్యం నెరవేర్చుకునే వ్యూహంతో ఉన్నట్లు కనబడుతోంది. మొత్తంగా నాలుగు స్థానాలపై టీఆర్‌ఎస్ నేతలు ఆశలు కోల్పోవాల్సి ఉండగా చివరి నిమిషంలో టీఆర్‌ఎస్ కాంగ్రెస్ కలిసి పోటీ చేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్న రాజకీయ విశ్లేషకుల వ్యాఖ్యలు అధికార పార్టీ నేతలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి.

## తెల్దారుపల్లిలో సిపిఎం నేతలకు బ్రేక్

**గ్రామంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నం**

**పోలీసులకు గ్రామస్థులకు వాగ్వివాదం**

**కృష్ణయ్య హత్యకు కారకుల్ని అరెస్టుచేయాలి**

**ముందుగానే పసిగట్టిన కృష్ణయ్య అభిమానులు**

**పోలీస్ కమిషనర్ హామీతో శాంతించిన గ్రామస్థులు**

**ఖమ్మంరూరల్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

తమ్మినేని కృష్ణయ్య హత్యకు గురై పక్షం రోజులు దాటినా తెల్దారుపల్లిలో ఇంకా ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఆగస్టు 15వ తేదీన ప్రత్యర్థుల చేతిలో దారుణంగా హత్యగావించబడిన కృష్ణయ్య హత్యకేసులో మరో ఇద్దరు నిందితులను నేటి వరకు అరెస్టు చేయకపోవడంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా గురువారం తెల్దారుపల్లి గ్రామంలోకి ప్రవేశించాలనే ఉద్దేశ్యంతో ర్యాలీగా బయలుదేరుతున్నారన్న సిపిఎం శ్రేణులను అడ్డుకోవటానికి ముందస్తుగా సమాచారం తెలుసుకున్న కృష్ణయ్య కుటుంబసభ్యులు, ఆయన అభిమానులు ఊరి వెలుపలికి రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సిపిఎం నేతలు గ్రామంలోకి అడుగుపెట్టకుండా అప్రమత్తమయ్యారు. దీంతో ఆ పార్టీ నేతలకు షాక్ తగిలింది. గ్రామంలో ప్రవేశించటానికి సిపిఎం నేతల రాకను తెలుసుకొనే ప్రయత్నంలో కృష్ణయ్య సతీమణి, కుమారుడు నవీన్, కుమార్తె రజిత వారి అభిమానులు, నాయకులు, ప్రజలతో కలిసి అడ్డుకోవటానికి ప్రయత్నించారు. తెల్దారుపల్లిలో చల్లారని వర్గపోరు, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని భావించిన ప్రజలు కృష్ణయ్య ఫ్లెక్సీలతో సిపిఎం శ్రేణులను అడ్డుకునేందుకు ర్యాలీగా బయలుదేరి వెళుతున్న క్రమంలో గ్రామంలో ప్రశాంత వాతావరణం కల్పించాలన్న ఉద్దేశ్యంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. కృష్ణయ్య బంధువులు, కుటుంబ సభ్యులు ఆవేదన, ఆందోళన తెలుసుకున్న పోలీసులు సిపిఎం నేతలెవరూ గ్రామంలోకి రారని స్పష్టమైన హామీ ఇచ్చారు. జిల్లా పోలీస్ కమిషనర్ విష్ణుయ యస్.వారియర్‌కు సమాచారం తెలిసిన వెంటనే ఖమ్మం గ్రామీణ ఏసీపీ జి.బస్వారెడ్డి, సి.ఐ. శ్రీనివాస్‌రావులు హుటాహుటిన తెల్దారుపల్లి గ్రామానికి చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు. సిపిఎం నేతలు గ్రామంలోకి రావటానికి వీలులేదంటూ పోలీసులతో వాగ్వివాదానికి దిగటంతో వారుఇచ్చిన హామీ మేరకు శాంతించారు. ఏదేమైనా ఇప్పుడిప్పుడే కుదుట పడుతుందన్న గ్రామంలో సిపిఎం శ్రేణులు ప్రవేశిస్తే ఇలాంటి ఘటనలు తిరిగి పునరావృతం అవుతాయని భావనలో ప్రజలు ఉన్నారు. తమ్మినేని కృష్ణయ్యను పరమ కిరాతకంగా హత్యచేసిన తీరుపై జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. కృష్ణయ్య హత్యను అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో ఖండించాయి.

# బైక్‌దొంగతనాలకు పాల్పడిన నిందితుల అరెస్ట్



జనగామ టౌన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: మోటార్‌సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను అరెస్టుచేసినట్లు జనగామ ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి గురువారం తెలిపారు. నిందితులు జల్సాలకు అలవాటుపడి పనిచేసిన డబ్బులు తాగుడుకు సరిపోకపోవడంతో సులభంగా సంపాదించాలనే ఉద్దేశంతో మోటారు సైకిళ్ల దొంగతనాలుచేసి అమ్ముకొని సొమ్ము చేసుకోవడం పాల్పడినట్లు తెలిపారు. నిందితుల్లో ఒకరు మైనర్ బాలుడు అని తెలిపారు. హైదరాబాద్‌లోని మల్కాజిగిరి ప్రాంతానికిచెందిన ముద్దంగుల ఆంజనేయులు, బచ్చన్నపేట మండలం ఆలీంపూర్‌కుచెందిన పాకాల లోకేష్ హైదరాబాద్‌లో అంజనేయులు బ్యాండ్ కొడుతు జీవిస్తుండగా, లోకేష్ హౌస్‌కీపింగ్ పనిచేస్తున్నాడని, ఆకాష్ అనే అతడు డెలివరి బాయ్‌గా జనగామలో ఉంటున్నట్లు తెలిపారు. వీరు ముగ్గురు స్నేహితులు తాగుడుకు జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. గతనెల 26న వీరు ముగ్గురు జనగామలో కలుసుకుని జనగామ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు మోటారుసైకిళ్లు, ఒక ఐఫోన్, బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక మోటార్‌సైకిళ్ దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు.

### మూడు బైక్‌లు, ఒక ఐఫోన్‌స్వాదీనం

ఈవిషయమై సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం ఆదేశాల మేరకు ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి పర్యవేక్షణలో జనగామ ఎస్‌ఐలు ఇ.శ్రీనివాస్, బి.ప్రవీణ్ నెహ్రూపార్కువద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితులు మోటార్‌సైకిళ్లపై వస్తుండగా వారిని ఆపేక్రమంలో మోటారు సైకళ్లతో ముగ్గురు నిందితులను పట్టుకుని వారినుంచి టీఎస్ 03 ఇకె1446నంబరుగల 1హోండా డియో స్కూటీ మోటార్, ఏపీ29 జి2912 నంబరుగల ఫ్యాషన్‌ప్లస్ బైక్, టీఎస్ 27ఎ 8445నంబరుగల ఎన్.200పల్సర్ బైక్‌లతోపాటు ఐఫోన్ 6ఎస్‌ప్లస్ ను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన జనగామ ఎస్‌ఐ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్‌ఐ బి.ప్రవీణ్, ఏఎస్‌ఐ శ్రీనివాసరాజు, హెడ్‌కానిస్టేబుల్ కె.రవీందర్‌రెడ్డి, కానిస్టేబుళ్లు కె.మహేష్, టి.రామన్న, బి.కర్ణాకర్, వి.కిరణ్‌కుమార్, కె.అనిల్‌కుమార్, బి.రమేష్, డి.శివప్రసాద్‌లను డీసీపీ అభినందించారు.

## నేరాలు-దారుణాలు



# అత్తింటి వేదింపులతో మహిళ ఆత్మహత్య

### కేసు నమోదు చేసిన పోలీసులు



మంగపేట,ప్రభాతవార్త అత్తింటి వేధింపులు తట్టుకో లేక మంగపేట మండలంలోని రాజుపేట గ్రామంలో బుధవారం ఒక వివాహిత మృతి చెందినట్లు మంగపేట ఎస్‌ఐ తాహెర్‌బాబా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి రాజుపేట గ్రామానికి చెందిన వివాహిత ఉప్పలపాటి నాగలక్ష్మి(19), అనే మహిళకు గత 5నెలల క్రితం రాజుపేట గ్రామానికి చెందిన వెంకట నర్సింహారావు(23)తో వివాహం జరిగిందని ఆమె అత్త ఉప్పలపాటి నాగలక్ష్మీ, ఆమె మరిది గోపాలక్రిష్ణ ఆమె ఇంటిలో ఏపని చేసినా సరిగా చేయట్లేదని, సూటిపోటు మాటలతో ఇబ్బంది పెట్టేవారని ఏపని చేసినా సహించేవారు కాదని ఆమెను మాటలతో వేదిస్తూ హింసించడం వల్ల రాజుపేటలోని ఆమె అత్తగారి ఇంట్లో వేధింపులు తట్టుకో లేక సదరు వివాహిత బుధవారం ఉదయం తన ఇంటిలోని పడకగదిలో ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతి చెందింది. ఆమె తల్లి సంఘ నాగలక్ష్మీ పిర్యాదుపై మృతురాలి అత్త , మరిదిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తామెర్‌బాబా పేర్కొన్నారు.

# ఊట్ల గ్రామవాసి ఆత్మహత్యాయత్నం

### సోషల్ మీడియాలో వీడియోల వైరల్

గూడూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని ఊట్ల గ్రామానికి చెందిన గుగులోతు బాలు (28) అనే గిరిజన యువకుడు పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇంట్లో ఎవరులేని సమయంలో బుధవారం రాత్రి బాలు పురుగులమందు సేవించగా తొలుత గూడూరు సిహెచ్‌సికి తరలించారు. అక్కడ చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం అదే రాత్రి మహబూబాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భార్య కాపురానికి రావడం లేదన్న కారణంతో బాలు పురుగులమందు తాగాడని, ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతని పరిస్థితి విశమంగా ఉందని గ్రామ సర్పంచ్ సపావట్ రాజు తెలిపారు. కాగా ఈ సంఘటనపై గురువారం రాత్రి 8 గంటల వరకు కూడా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ సతీష్‌గౌడ్ తెలిపారు.

**వైరల్ అవుతున్న వీడియోలు...**

ఊట్ల గ్రామానికి చెందిన బాలు ఆత్మహత్యాయత్నం నేపథ్యంలో సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియోలు వైరల్‌గా మారాయి. తన



భార్య కాపురానికి రాకపోవడానికి మండలంలోని ఓ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధి భర్త కారణమని, అందుకే తాను విసిగిపోయి పురుగులమందు తాగానని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలు చెపుతున్న మాటలతో కూడిన వీడియో తొలుత గురువారం ఉదయం సోషల్‌మీడియాలో పోస్టు చేయగా ఇది వైరలైంది. దీనికి ప్రతిగా అదేరోజు సాయం త్రం పోస్టు చేసిన మరో వీడియో కూడా వైరల్‌గా మారింది. తన భర్త పురుగులమందు తాగడానికి, తనపై ఆరోపణలు రావడానికి మండలానికి చెందిన మరో ఇద్దరు ప్రజాప్రతినిధులే కారణమంటూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన బాలు భార్య చెప్పిన వీడియోను కొందరు పోస్టు చేసారు. మొత్తానికి ఈ వ్యవహారం మండలంలో చర్చనియాంశంగా మారింది.

# రాజలింగమూర్తిపై పీడీ యాక్టు



భూపాలపల్లి, ప్రభాతవార్త :భూకబ్జాలకు పాల్పడుతున్న రౌడీ షీటర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన నాగవెల్లి రాజలింగమూర్తిపై పీడీ యాక్టును ప్రయోగించినట్లు ఎస్పీ సురేందర్‌రెడ్డి గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. భూపాలపల్లి పట్టణంకు చెందిన రౌడీ షీటర్ రాజలింగమూర్తి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ముందస్తు ప్రణాళిక ప్రకారం నివాస ప్లాట్లు, భూకబ్జాలకు పాల్పడుతూ అక్రమ నిర్మాణాలు అంటూ బాధితులను బయభ్రాంతులకు గురి చేస్తూ ఒక మూఠాగా ఏర్పడి ప్రజల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు దండుకుంటున్న భూపాలపల్లి పట్టణంకు చెందిన రౌడీ షీటర్ నాగవెల్లి రాజలింగమూర్తిపై పీడీ యాక్ట్ ప్రయోగించామని అన్నారు. ఇంతకు ముందు భూపాలపల్లి పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. అతని ప్రవర్తనలో మార్పు రాకపోగా అక్రమ సంపాదనకు అలవాటు పడి భూకబ్జాలు బెదిరింపులకు పాల్పడుతుండటంతో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పీడీ యాక్టు ప్రయోగించాల్సి వచ్చిందని అన్నారు. రాజలింగమూర్తి ఒక గ్యాంగు ఏర్పాటు చేసుకొని ప్రణాళిక ప్రకారం భూయజమానులు, ప్లాట్ కొనుగోలుదారులను లక్ష్యంగా చేసుకొని వారిని దోపిడి చేసే ఉద్దేశ్యంతో వారి ఆస్తులను భూములను కబ్జా చేసే ఆలోచనతో వారిని చంపుతామని బెదిరించి వారి నిర్మాణాలను కూల్చేస్తామని బయభ్రాంతులకు గురి చేసి వారి దగ్గర డబ్బులు దండుకుంటున్నాడని దీంతో చర్యలు తీసుకోకతప్పలేదన్నారు. 2010 నుండి 2022 వరకు భూపాలపల్లి జిల్లా పరిధిలో 8 కేసులు ఉండగా రాజలింగమూర్తి నేరచరిత్రను తెలుపుతున్నాయన్నారు. పీడీ యాక్టు ఉత్తర్వుల ప్రకారం తేదీ 30 ఆగస్టు రోజు ముద్దాయికి భూపాలపల్లి పోలీస్‌లు చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించటం జరిగిందని అన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు ఎవరూ పాల్పడిన సహించేది లేదని చట్ట పరంగా చర్యలు తప్పవని ఎస్పీ సురేందర్‌రెడ్డి హెచ్చరించారు.

# ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య



ఐనవోలు,సెప్టెంబర్01,ప్రభాతవార్త

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని కొండపర్తి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.ఎస్సై గుగులోతు వెంకన్న, స్తానికులు తెలిపిన వివరాల ప్రకారం కొండపర్తి గ్రామానికి చెందిన కట్కూరి రజనీకాంత్(29)వరంగల్ శివనగర్‌కు చెందిన నీలవేణి అమ్మాయితో ప్రేమ వివాహం జరిగి వారిద్దరికీ పరస్పరగొడవలు కారణంగా విడాకులు తీసుకున్నారు. అట్టి విషయం మృతుడు మనసులో పెట్టుకొని బాగా మద్యంకు బానిసై మనస్తాపం చె ంది తన ఇంటిలో ఎవరులేని సమయంలో గురువారం సాయంత్రం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. తన తండ్రి కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ఐనవోలు,సెప్టెంబర్01,ప్రభాతవార్త

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తరలిస్తున్న 8 ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై గుగులోతు వెంకన్న గురువారం తెలిపారు.నందనం ఆకేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమాచారం మేరకు కక్కిరాలపల్లి, పంతిని, పున్నేలు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి 8ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని అట్టి యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



# తహశీల్దార్‌పై లోకాయుక్తలో ఫిర్యాదు..

మహముత్తారం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



యామన్‌పల్లి గ్రామంలోని దళిత బహుజనలు అందరికీ ఇండ్ల పట్టాలు, నివాస స్థలాలు ఇవ్వాలని గత జూన్ మాసం 29న తహశీల్దార్‌కి దరఖాస్తు చేసుకున్నట్లు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పిలుమరి సంపత్ గురువారం తెలిపారు. ఈమేరకు మహముత్తారం తహశీల్దార్‌పై లోకాయుక్తలో ఫిర్యాదు విషయం యామన్‌పల్లి గ్రామంలోని 265 26 268 సర్వే నెంబర్‌లలోని ఆరు ఎకరాల 10గుంటల భూమిని హైదరాబాద్‌కు చెందిన బొల్లం సుదర్శన్ రెడ్డికి కట్టబెట్టి ఇవ్వడానికి తాసీల్దార్ గ్రామ పంచాయతీ కార్యాలయంపై నోటీసు అంటింపజేసినట్లు తెలిపారు. ఈమేరకు నిరసించి వ్యతిరేఖిస్తూ యామన్‌పల్లి గ్రామంలోని దళిత బహుజనులు అందరికీ ఇండ్ల పట్టాలు, నివేశన స్థలాలు ఇవ్వాలని జూన్ 29న తాసీల్దార్‌కి దరఖాస్తు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జూలై 4న జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసినట్లు, దరఖాస్తుపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో లోకాయుక్తలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. యామనపల్లి గ్రామంలో ఉన్నటువంటి దళిత బహుజనులందరికీ నివాస స్థలాలు కేటాయించాలని లోకాయుక్త న్యాయవాది రాజ్ కుమార్ ద్వారా ఫిటిషన్ వేసినట్లు తెలిపారు.

# భర్త చనిపోయిన తిది రోజే భార్య మృతి



నల్లబెల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

భర్త చనిపోయిన తిది రోజే భార్య మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు కారపూడి వెంకటరాజు 29 సంవత్సరాల క్రితం ఇదే తిది రోజు మృతిచెందగా తన కుమారుడు తండ్రి తిది కార్యాలు చేస్తున్న క్రమంలోనే వెంకటరాజు భార్య కారంపుడి బతుకమ్మ 90 మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ మృతిచెందిన సంఘటనలో గ్రామస్తులు, ఆనాటి ఆయుర్వేద వైద్యుడు వెంకటరాజును గుర్తు చేయడంతో పాటు మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించి ఈ విషయాన్ని భర్త భార్య ఒక తిది రోజు మృతి చెందిన సంఘటనను గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యాంతమయ్యారు. అనంతరం తమ ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

భూపాలపల్లి, ప్రభాతవార్త

భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ సెంటర్ వద్ద గురువారం ఉదయం 11 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్ డీ కొన్న సంఘటనలో బానోతు గమ్మ అక్కడ కక్కడే మృతి చెందింది. ఉదయం 11 గంటల సమయంలో బానోతు గమ్మ, భర్త కృష్ణ, మనుమడు విలోహిత్‌తో కలసి బస్టాండ్ వైపు వెళుతున్న క్రమంలో కాళేశ్వరం నుండి బస్టాండ్ వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఏపి 29 జడ్ 0556 గల బస్సు డ్రైవర్ పంచనేని రామారావు అజాగ్రత్తగా బస్సు నడిపటంతో ఈ ప్రమాదం సంబవించి ంది. ఈసంఘటనలో గమ్మ అక్కడికక్క


**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM IV AMM AT LB NAGAR**
**O.S No. 181 of 2022**

Between:-
1. **Kukunooru Krishna Reddy,** S/o. K. Narsimha Reddy, Aged 46 years, Occ. Private Employee,
2. **Kukunooru Dheeraj Reddy,** S/o. K Krishna Reddy, Aged 17 years, Occ. Student.,
3. **Kukunooru Neeraj Reddy,** S/o. K Krishna Reddy, Aged 15 years, Occ. Student.,

All are residents of Plot No.40/41 Ganesh Nagar, Kuntloor, Hayathnagar, KV Rangareddy District 501505
Plaintiff 2 & 3 are minors on behalf of represented by his father plaintiff No.1 ...**Plaintiffs**

AND

1. **The Thasildhar-cum-Joint Sub-Registrar,** Mandal Revenue Office, Ghanpur, Janagaon District
2. **All concerned.** ...**Defendants**

**NOTICE**

Please take noticed that, the above plaintiffs have filed above suit for declaration to declare them as Legal Heirs and successors of Sri. one Late K Radhika was died on 04-01-2022 who acquired the property **Schedule-B** Plot No. 235, Survey No.419,421, admeasuring 200 Sq.yards, Situated at Rampur Village & Gram Panchayathi, Dharmasagar Mandal, Hanumakonda District, bounded by NORTH:Plot No.276, SOUTH : 33-O Road, EAST: 33- O Road, WEST:Plot No.234 and the said suit is posted on 12-09-2022 for the objections from all concerned. Who are having any objections, therefore it is to inform to the general public that. If any body having any objection may be appear before this Hon'ble court on 12-09-2022 at 10.30 AM, either in person are through an advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the Hon'ble court //

**Sd/- SAGGALA SRIVANI**
**P Manoj**
**Advocates**
H.No.11-14-435,436, Siri Nagar, LB Nagar, R.R. District. 500074 Mobile No.**8919014828**




## సీపీఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర సీపీఐ మూడవ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా సమితి సభ్యులు నోముల రామిరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న సీపీఐ పార్టీ కార్యాలయంలో తాటిపూడి రమేష్ అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ .. ఈ నెల 4,5,6,7 తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే సీపీఐ రాష్ట్ర 3వ మహాసభలు విజయవంతం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు, పార్టీ శ్రేణులు ఇచ్చే పిలుపుకు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు బొందల రాంబాబు, మామిడి రాజు, పంపన అప్పలరాజు, తుర్రం రాజు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మహ్మద్ ఆకస్మిక పర్యటన

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్‌జావేద్‌పాషా గురువారం మధ్యాహ్నం స్థానిక గిరిజన సంక్షేమ హస్టల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న వసతులను ముందుగా హస్టల్‌లోని వంటగదిని పరిశీలించి వంటల రుచి చూశారు. అనంతరం హస్టల్ గదులను పరిశీలించి అక్కడ ఉన్న శుభ్రత సౌకర్యాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హస్టల్ వార్డెన్, విద్యార్థులతో మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర న్యాసేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్నానాల గదిలలో ఉన్న కుళాయిలు లీక్ అవ్వడాన్ని గమనించిన న్యాయమూర్తి వాటిని వెంటనే బాగు చేయించాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా జడ్జీ చెప్పి వాటిని రిపేరు చేయిస్తామని హెచ్‌ఎం ఎస్.సావిత్రి, వార్డెన్‌లు అనిత, ద్వారక తెలిపారు. ఈ అనంతరం సరోజిని మానవసేవ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించినట్లు ఆయన తెలిపారు. అనంతరం భద్రాచలం న్యాయశాఖ ఉద్యోగి స్రవంతి న్యాయమూర్తి చేతులమీదుగా వృద్ధాశ్రమానికి 50 కిలోల బియ్యాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటుగా డిఎల్‌ఎస్‌ఏ సూపరింటెండెంట్ శ్రీధర్, లీగల్ ఎయిడ్ అడ్వకేట్ ఎం.వీ.రమణ, జైలు లీగల్ ఎయిడ్ మెంబర్ డి.సంధ్య, కోర్టు సిబ్బంది కే.స్రవంతి, రమేష్, శ్రీకర్ పాల్గొన్నారు.



# చిరస్మరనీయుడు సివికే

### -ఎంఎల్‌ఏ పొదెం వీరయ్య

చర్ల ప్రభాతవార్త :



ప్రముఖ రంగస్థల కళాకారులు మానవతావాది సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతలచెర్వు వెంకటకృష్ణార్జునరావు(సివికే) చిరస్మరణీయుడని ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్థానిక శాసన సభ్యులు పొదెం వీరయ్య అన్నారు. గురువారం శైలజా విహార్‌లో తాండ్ర వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. వివాద రహితుడిగా మచ్చలేని నాయకుడిగా తుది శ్వాస వరకు అటు కళారంగానికి సేవ చేసారని కొనియాడారు. సీనియర్ కాంగ్రెస్ నాయుకునిగా ఉన్న అయన్ను నేను ఈ ప్రాంతం నుండి పోటీచేసిన తొలినాళ్లలో కలుసుకొని ఆయన సలహాలు, సూచనల మేరకు నడుచు కోవడం జరిగింది అన్నారు. ఈ దఫా జరగనున్న ఎన్నికల్లో కూడా ఆయన ఆశిర్వాదం తీసుకుందామని అనుకున్నా, దేవుడు ఆయన్ను తీసుకెళ్లడం చాలా భాదకరమైన విషయం అన్నారు. చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటులోను, తాలిపేరు ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆనాటి దివంగత ముఖ్యమంత్రి జలగం వెంగళరావును మెప్పించి ఇక్కడ ప్రాజెక్ట్ నిర్మాణానికి విశేష కృషి చేసారని అన్నారు. నాటి కృషి ఫలితంగా నేడు ఈ ప్రాంత భూములు సస్యశ్యామలం అయ్యాయని గుర్తుచేసారు. తండ్రి అడుగు జాడల్లో నడుస్తున్న సివికే తనయులు ఆయనకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. పెద్ద కుమారుడు తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ నాటక రంగంలో రాణించారని చిన్న కుమారుడు హైకోర్టు అడ్వకేట్‌గా సేవలందిస్తున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రజానికంపై ఎంతో మక్కువ చూపించే సివికే మనకు భౌతికంగా దూరమైనా మన మనుస్సులో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సివికే మనుమరాలు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న, ఎంపిపి కోదండ రామయ్య, జడ్‌పిటిసి ఇర్పా శాంత, చింతూరి వెంకటరావు, శంకరమూర్తి, దొడ్డి తాతారావు, కంతయ్య, బండి చినరాము, నీలి నంద్, నల్లపు దుర్గాప్రసాద్, ప్రభుదాస్, శేశెట్టి సాంబశివరావు, తడికల లాలయ్య, పిఎసిఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, ఇర్రంకి బాజ్జి, మాతా భద్రం, చీమలమర్రి మురళీ కృష్ణ పాల్గొన్నారు.

# మండపాల్లో కొలువైన విఘ్నేశ్వరుడు

### -వినాయక చవితి సందర్భంగా గణనాధుడికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలోని అనేక గ్రామాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు మండపాల్లో కొలువయ్యాయి. చవితిని పురస్కరించుకుని విఘేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నాలను తొలగించే వాడిగా, కళలకు శాస్త్రలకు అధిపతిగా, బుద్ధికి జ్ఞానికి ఆధ్యుడిగా భావించి గణపతిని పూజిస్తుంటారు. ఏ పూజ చేసిన ప్రధమ పూజ గణపతికే దక్కుతుంది. విఘ్నాలను కట్టడి చేసే సాధనం చేతిలో పట్టుకుని, విరిగిన దంతం త్యాగానికి ప్రతీక. జపమాల జ్ఞానసమపార్జనకు పెద్ద చెవులు ముక్కులు వినే కరుణకు పొట్టపై నాగబంధం శక్తికి, కొండలినికి సంకేతం. ఎలుక వాహనం జ్ఞానానికి అన్ని జీవుల పట్ల సమభావం తెలిపే సంకేతం అని వేదపండితులు భక్తులకు వివరించారు. విఘ్నేశ్వర చరిత్ర, విఘ్నేశ్వరుని పట్టుకను భక్తులకు వివరించారు. మండలంలోని విఘ్నేశ్వరస్వామికి నవరాతులు జరిపించేందుకు గ్రామపెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. దుమ్ముగూడెం గ్రామం వద్ద బ్రిటిష్ హయాంలో నుండి పూజలు అందుకుంటున్న వినాయక దేవాలయంలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 4వ తేదీన జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

భద్రాచలం ప్రభాతవార్త :




4వ తేదీన జరగే సిపిఐ మూడవ రాష్ట్ర మహాసభల సందర్భంగా శంషాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఐ గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని పాలక ప్రభుత్వాలు ప్రజా సమస్యలు విస్మరించి పరిపాలన సాగిస్తున్నాయని కమ్యూనిస్టు పార్టీ మహాసభల ద్వారా ప్రజా సమస్యలపై భవిష్యత్తులో ఉద్యమాలు పోరాటం నిర్వహణకై మహాసభలు ద్వారా తీర్మానం చేసి మరిన్ని ప్రజా ఉద్యమాల నిర్వహణ కొరకు మహాసభ దోహదపడతాయని 4వ తేదీన జరిగే శంషాబాద్ బహిరంగ సభకు వందలాదిగా కార్యకర్తలు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నర్సింహులు, శ్రీరాములు, ఏఐవైఎఫ్ నాయకులు శివ, ఖాదర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు .. జీపీఎస్ పునఃరుద్ధరించాలి

### -భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు దుమ్ముగూడెం మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ .. పెన్షన్ ఉద్యోగి హక్కు .. భిక్ష కాదని, సీపీఎస్ రద్దు .. జీపీఎస్ పున:రుద్ధరించాలని నినాదాలు చేశారు. ఈ నెల 4వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీలో ప్రతి సీపీఎస్ ఉద్యోగి పాల్గొనాలని, సీపీఎస్ సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.రాజు, బీ.రవి, పీఆర్‌టీయూ ఉపాధ్యక్షుడు కారంపూడి దశంబాబు, ప్రధాన కార్యదర్శి పీహెస్టింగ్స్ వాసం ఆదినారాయణ, వర్సా వసంతరావు, వర్సా సీతయ్య, యం.సరియ, ఆర్.నాగరాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఆసరా పెన్షన్ల లబ్దిదారులకు గుర్తింపు కార్డులు పంపిణీ

*బోనకల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

ఆసరా పెన్షన్లు భారీగా మంజూరు చేసి నిరుపేద కుటుంబాలకు ఆత్మబంధువుగా ముఖ్యమంత్రి కేసీఆర్ మారారని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. సీఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్కతో కలిసి గురువారం రైతు వేదికలో మండలంలో కొత్తగా మంజూరు అయిన ఆసరా పెన్షన్లు లబ్దిదారులకు గుర్తింపు కార్డులను అందచేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ కమల్‌రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో 57ఏళ్లు నిండిన వారికి టీఆర్ఎస్ సర్కారు పింఛన్లు మంజూరు చేసిందని పేద కుటుంబాలకు అండగా నిలవాలని ఆసరా పింఛన్లు అర్హతకు వయో పరిమితిని65ఏండ్ల నుంచి 57ఏండ్లకు తగ్గిస్తూకేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ సంఖ్య 45.41 లక్షలకు పెరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 57ఏళ్ళునిండిన వారికివృద్ధాప్య పింఛన్లు



అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ నెరవేరిందన్నారు. తాజాగా దయాలసిస్ పేషెంట్‌లకు సైతం పింఛన్లు అందించాలని టీఆర్ఎస్ సర్కారు నిర్ణయం తీసుకుందని ఆ మేరకు వారికి కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 49వేల మందికి పైగా కొత్త పింఛన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, జడ్పీటీసీ సభ్యులు మోదుగు సుదీర్‌బాబు, తహాశీల్దార్ రావూరి



రాదిక, ఎంపీడీవో వేణుమాదవ్, మధుర మార్కెట్ కమిటీ చైర్మన్ చెప్పారు, బోనకల్ సర్పంచ్ భూక్యా సైదా,మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఆర్ఐ లక్ష్మణ్‌నాయక్, బంధం శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బానోత్ కొండ, టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్ష కార్యదర్శులు చేబ్రోలు మల్లికార్జునరావు, మోదుగుల నాగేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు , లబ్దిదారులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఆత్మబంధువు కేసీఆర్

*చింతకాని,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

నిరుపేద కుటుంబాలకు ఆత్మబంధువు కేసీఆర్ అని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు కొనియాడారు. ˇ చింతకాని రైతు వేదికలో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్లను పంపిణీ చేశారు. రాష్ట్రంలో 57ఏళ్ళు నిండిన వారికి టీఆర్ఎస్ సర్కారు పింఛన్లు మంజూరుచేసిందని , పేద కుటుంబాలకు అండగా నిలవాలని ఆసరా పింఛన్ల అర్హతకు వయో పరిమితిని 65ఏండ్ల నుంచి 57ఏండ్లకు తగ్గిస్తూ కేసీఆ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 57ఏళ్ళు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్లు అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ నెరవేరిందన్నారు. తాజాగా



దయాలసిస్ పేషేంట్‌లకు సైతం పింఛన్లు అందించాలని టీఆర్ఎస్ సర్కారు నిర్ణయం తీసుకుందని ఆ మేరకు వారికి కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు.

***అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోండి.... భట్టి***

57ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఆసరా పెన్షన్‌కి అర్హులని ఇంకా మిగిలిన వారందరూ ఆసరా పెన్షన్‌కు ధరఖాస్తు చేసుకోవాలని సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఫలాలను సద్వినియోగంచేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తెల్లూరి శ్రీనివాసరావు, తహాశీల్దార్ మాలోతు మంగీలాల్, ఈవోఆర్డీ మల్లెల రవాంద్రప్రసాద్, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జడ్పీటీసీ సభ్యులు పర్సగాని తిరుపతికిషోర్, టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు పెంట్యాల పుల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఎనిమిదేళ్ళ పాలనలో అభివృద్ధిశూన్యం

## భట్టి సమక్షంలో టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు

*చింతకాని, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

8ఏళ్ళ టీఆర్ఎస్ పాలనలో అభివృదినద శూన్యమని సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రామకృష్ణాపురం టీఆర్ ఎస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ తీర్ధం శుక్రవారం పుచ్చుకున్నారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి



కాంగ్రెస్ కండువా కప్పి సగర్వంగా ఆహ్వానించారు. అనంతరం భట్టి మాట్లాడుతూ..... ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అద్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు కన్నబోయిన గోపి, యువత అద్యక్షులతు బందెల నాగార్జున, సీనీయర్ నాయకులు తిరుపతి గోవిందరావు, కొప్పుల గోవిందరావు, నాయకులు మరీదు నరేష్, గాదె రామారావు, అంజయ్య, తూము కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా రైతు డిమాండ్స్ డే

*చింతకాని, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

రైతాంగం ఎదురుకొంటున్న సమస్యలు పరిష్కారం కోరుతూ రైతు సంఘం ఆద్వర్యంలో రాఘవాపురం,కోదుమూరు, బస్వాపురం, నేరడ, నాగిలిగోండ, ప్రొద్దుటూరు గ్రామాలలో డిమాండ్‌నస డే కార్యక్రమంలో భాగంగా రైతు సంఘం జెండాలను ఆవిష్కరించారు. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ దేశంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఒక స్పష్టమైన ప్రణాళికను రూపొందించి రైతులను ఆదుకోవాలన్నారు. వ్యవసాయ రంగం రోజురోజుకి రూపొందించి రైతులను ఆదుకోవాలన్నారు. వ్యవసాయ రంగం రోజురోజుకి సంక్షోభంలోకి నెట్టివేయబడుతుందని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల ఊబిలో చిక్కుకొని ఆత్మహత్యలు చేసుకుంటున్నారనివాపోయారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం వ్యవసాయ ప్రణాళికను రూపొందించి నిధులను కేటాయించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఏపూరి రవీంద్రబాబు, కూచిపూడి రవి, అబ్బురి మహేష్, షేక్ దస్తగిరి, మార్గం శ్రీనివాసరావు, తాళ్ళపల్లి అజయ్‌కుమార్, కొద్దు మూరు సర్పంచ్ నక్కనబోయిన సుజాత, కృష్ణ, ఎంపీటీసీనారపోగు హేమ, చల్లమల అనిల్, మట్టా రవి, నర్సింహారావు, జాన్, కోటయ్య పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయండి

*బోనకల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*



కేంద్ర ప్రభుత్వం 2004లో ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఉపాద్యాయ సంఘాల ఆద్వర్యంలో మద్యాహ్న భోజన సమయంలో పాఠశాలల ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. టీఎస్ యుటీఎఫ్ కోశాధికారి వల్లంకొండ రాంబాబు, పీఆర్టీయు నాయకులు సీహెచ్ రవి మాట్లాడుతూ..... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుంటిసాకులు చెబుతూ సీపీఎస్ విధానాన్ని రదు చేయకుండా కాలయాపన చేస్తున్నామనిఉద్యోగులు,ఉపాద్యాయుల పాలిట శాపంగా మారినసీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమాల్లో టీఎస్ యుటీఎఫ్ మండల అద్యక్షులు బిప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, కె రమేష్, పి గోపాలరావు, చంద్రప్రసాద్, పదాబాబు, ఎ పుల్లారావు, పీఆర్టీయు నాయకులు సుజాత, రామ్మోహన్, బంధం వెంకన్న, టీపీటీఎఫ్ నాయకులు రమేష్, రవి,కిరణ్, రామరాజు, టీటీఎఫ్ నాయకులు ఎల్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## పిల్లల పోషణస్దితిని గుర్తించాలి

*బోనకల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

రెండుసంవత్సరాలు వచ్చువరకు తల్లిపాలను కొనసాగిస్తూ సంతులిత ఆహారాన్ని అందించాలని ఆమె తెలిపారు. ప్రతి నెల పిల్లల యొక్క ఎత్తులు, బరువులు తీయించి పిల్లల పోషణ స్దితిని గుర్తించాలన్నారు. 6నెలలు నిండిన తర్వాత నుంచి అంగన్వాడీ సెంటర్‌లలో లభించే బాలామృతంను ఔవబాగచేసి తినిపించాలని దానిలో అనేక రకాలు పోషక విలువలు ఉన్నాయన్నారు. 9నెలలు నిండిన తర్వాత అరటి,బొప్పాయి, యాపిల్ వంటి పండ్లను తినిపించవచ్చునని,గుడ్డు,పాలు,నెయ్యి పిల్లలకు అందించాలని తద్వారా పోషకాహార లోపం నుండి పిల్లలను కాపాడవచ్చునని తెలిపారు. పోషఖాహార లోపం వల్ల పిల్లల ఎదుగుదల లోపించడమే కాకుండా జ్ఞాపకశక్తినికూడా కోల్పోతారనిమిరాస్మస్, క్యాషియార్కర్ వంటి రోగాల బారిన పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి,వైస్ ఎంపీపీ రమేష్, ఉప సర్పంచ్ రాఘవ, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, నాగమణి, శిరీష, ప్రసూనాంబ, రాణి, విజయలక్ష్మీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాయకుడి పూజలు



*బోనకల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వేడుకలను గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు. మండలంలో 22 గ్రామాలలో 67విగ్రహాలను ఆయా గ్రామాల భక్తులు ఏర్పాటు చేశారు. 2వ రోజు గణనాధునికి ఘనంగా పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు భక్తి శ్రద్దలతో పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్ధప్రసాదాలను ఇచ్చారు.

## కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి జన్మదిన వేడుకలు

*బోనకల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*



కలకోట సొసైటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కర్నాటి రామకోటేశ్వరరావు జన్మధిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అద్యక్షుడు గాలి దుర్గారావు, డీసీసీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్‌కుమార్, జడ్పీటీసీ మోదుగు సుదీర్‌బాబులు కేక్ కట్ చేసి రామ కోటేశ్వరరావుకి జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పకట్లపాలెం సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బారావు, ఎస్సీ సెల్ అద్యక్షుడు మారుపల్లి ప్రేమ్‌కుమార్, బీసీ సెల్ అద్యక్షుడు కందుల పాపారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా బద్రునాయక్, బూత్ ఏరియా కో ఆర్డినేటర్ జెట్టం పుల్లారావు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన డిమాండ్స్ డే

*బోనకల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*



బ్రాహ్మణపల్లిలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆద్వర్యంలో డిమాండ్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జెండాను తెలంగాణ సాయుధ పోరాట యోధులు పారుపల్లి రాఘవులు ఆవిష్కరించారు. రైతు సంఘం మండల నాయకులు పారుపల్లి నర్సింహారావు, సీపీఐ నాయకులు యంగల ఆనందరావు, గుడిద కృష్ణ, కొంగర కృష్ణయ్య, కొంగర నాని, మందడపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 17న బ్యాంక్ లోక్ అదాలత్

*కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*

ఈ నెల 17వ తేదీన జిల్లా కోర్టులో బ్యాంకు లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ నెల 17వ తేదీన జిల్లా కోర్టులో జరిగే బ్యాంకు లోక్ అదాలత్‌ఉ సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు కోరారు. బ్యాంకు మేనేజర్లు ప్రత్యేక చొరవ చూపి కక్షిదారులకు నోటీసులు పంపించి రాజీమార్గం ద్వారా బ్యాంకు పీఎల్‌సీ కేసులను పరిష్కరించుకోవాలని, ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. ఈసమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ మహ్మద్ అబ్దుల్ జావీద్‌పాషా, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, మానిటరీ కమిటీ మెంబర్ మెండు రాజమల్లు పాల్గొన్నారు.




## అందరికీ బూస్టర్ డోస్ వేయాలి

*జూలూరుపాడు, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



మండలంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ బూస్టర్‌డోస్ వేయాలని జెడ్పీ సీఈవో విద్యాలత అన్నారు. గురువారం మండలంలో జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. మూడో వ్యాక్సిన్ వేయించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాళ్లూరి రవి, వైద్యాధికారి శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ ఇంట్లో పైరితిన్ ద్రావణం స్ప్రే

*చుంచుపల్లి, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



విద్యానగర్ గ్రామ పంచాయతీలో ఇంటింటికీ తిరిగి పైరాతిన్ ద్రావణం స్ప్రే చేయించారు. సర్పంచ్ గోవిందు, ఎంపీవో గుంటి సత్య నారాయణలు దగ్గరుండి పనులను పరిశీలించారు. వారి వెంట ఏఎన్ ఎం భాగ్యలక్ష్మీ, ఆశా వర్కర్ కుమారి, కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా నీరజ

*కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా ఆడెపు నీరజను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ నియామకం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి భాగం మాధ వరావు, కోశాధికారి ఎండీ సాధిక్‌పాషా, లైబ్రరీ సెక్రటరీ ఆర్తీ మక్కడ్, సీనియర్, జూనియర్ న్యాయవాదుల హర్షం వ్యక్తం చేశారు.

## హాస్టల్ నుంచి బియ్యం అక్రమ రవాణా

*పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*






పాల్వంచ మండలం ఇందిరాకాలనీ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ హాస్టల్ నుంచి బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారు. సుమారు రెండున్నర క్వింటాళ్ల బియ్యాన్ని తరలించి వంట మనిషి ఇంట్లో దించుతుండగా పాల్వంచ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. తరలిస్తున్న ఆటోతో పాటు రేషన్ బియ్యాన్ని రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## సీపీఎను రద్దు చేయాలి

*పాల్వంచ, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*

సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ నాయకులు డిమాండ్ చేశారు. నేడు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా బొల్లోరుగూడెం హైస్కూల్‌లో జరుగుతున్న టీసీ మీటింగ్‌లో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయుల వల్ల రిబ్బన్లతో నిరసన తెలపడం జరిగింది. పూర్తిస్థాయిలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుక్కాని శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి సలికినేని రాజశేఖర్, రాష్ట్ర సాహిత్య కార్యదర్శి గోరంట్ల సురేష్, రామకృష్ణ, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.




## తుంగారంలో ఉచితంగా వైద్యశిబిరం

*కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా పరిధిలోని జీకేవోసీ ప్రభావిత ప్రాంతంలో మౌలిక సౌకర్యాలు కల్పనలో భాగంగా ఏరియా జీఎం జక్కం రమేష్ ఆదేశాల మేరకు తుంగారం గ్రామంలో మెడికల్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సీనియర్ పీవో శ్రావణ్ కుమార్‌లు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆక్టర్ జేతురాం, సర్పంచ్ కుమార్, పంచాయతీ సెక్రటరీ రమేష్‌బాబు, గోపు కుమార్, ఎండీ సర్వర్, నాగరాజు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుసంఘం జిల్లా రెండవ మహాసభలు

*సుజాతనగర్, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



జిల్లా రైతు సంఘం రెండవ మహాసభ ములకలపల్లిలో రైతుసంఘం జిల్లా ద్వితీయ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాతనగర్ మండల కార్యదర్శిగా కొనసాగుతున్న ఉడుగుల శ్రీకాంత్ రైతు సమస్యలపై పోరాడుతున్నందున సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను గుర్తించి రైతు సంఘం జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామని, రైతాంగ సమస్యల పట్ల రైతుల పక్షాన నిలబడి రాజీ లేని పోరాటాలు చేస్తానని అన్నారు.

## ఉద్యాన పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



జిల్లాలోని జూలూరుపాడు, సుజాతనగర్, చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలంలోని పలు గ్రామాలను సందర్శించి సాగులోవున్న ఉద్యాన పంటలైన టమాట, వంగ, బెండ, గోరు, చిక్కుడు, దోస, బోడకాకర, బీరకాయ, సొరకాయ, కాకరకాయ, మునగ, కరివేపాకు, మిరపతోటలు, పండ్ల తోటలైన బొప్పాయి, తైవాన్ జామ, ఆయిల్ పామ్ తోటలో అంతర పంటలు, బిందుసేద్యం, మిర్చి నర్సరీలను సందర్శించి చైతులకు పలు సూచనలు చేశారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతులను తెలిపారు. టమాటను ఆధునిక పద్ధతులైన ఎత్తైన మడులు, మల్చింగ్, స్టేకింగ్, ట్రేల్లీష్, డ్రిప్, ఫెర్టిగేషన్ ఉపయోగించి, తీగజాతి కూరగాయలైన బీర, సొర, కాకర, బోడకాకరలను పందిర్లలో సాగు చేయడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చునని అనానరు. జిల్లా ఉద్యాన అధికారి మరియన్న, జిల్లా వ్యవసాయ సంచాలకులు లాల్‌చంద్, శాస్త్రవేత్తలు శ్రీనివాస్, సందీప్, నవీన్, సముద్రాల విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

*పాల్వంచ, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ అధ్యక్షుడు లయన్ చాట్ల శ్రీనివాసరావు తనయుడు వరుణ్‌కృష్ణ, శశిధర్ జన్మదినం సందర్భంగా భద్రాచలం సరోజిని వృద్ధాశ్రమంలో రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు. అనంతరం వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చాట్ల శ్రీనివాసరావు, మైక్రో కమిటీ అధ్యక్షుడు లయన్ ఆరుద్ర సత్యనారాయణ, పోట్రు సతీష్, పుట్టా నాగేశ్వరరావు, లయన్ కాటా నవీన్‌లు పాల్గొన్నారు.

## వినాయక మంటపంలో ప్రత్యేక పూజలు

*పాల్వంచ, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణం ప్రశాంత కాలనీలో ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద ఏర్పాటు చేయబడిన గణేష్ విగ్రహం వద్ద కమిటీ సభ్యులు గత ఏడు సంవత్సరాలుగా ఏర్పాటు చేసుకొని పూజలు చేస్తున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు ఉన్నం గోపాలకృష్ణ, సుశాంత్, నవీన్, లోకేష్, కారుణ్య, నాగేశ్వరరావు, రామారావులు పాల్గొన్నారు.

# స్థానిక ప్రజా ప్రతినిధులు దొంగనాటకాలు ఆడవద్దు

**-- హెచ్చరించిన కార్మిక సంఘాలు**

**-- మల్లంపల్లి మండలం కోసం దీక్ష శిభిరంలో కొలువైన ఉద్యమ గణనాధుడు**

**-- మండలం కావాలని సాధన సమితి గణేషున్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు**

*ములుగు టౌన్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*

మల్లంపల్లి సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్షలు 37వ రోజుకు చేరుకోగా హమాలీ సంఘం, మేస్త్రీ సంఘం మద్దతుగా పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా హమాలీ సంఘం నాయకులు ముత్యాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 36 రోజులుగా సాధన సమితి ఆధ్వర్యంలో మండలం కోసం ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు పాల్గొని ఉద్యమం ఉధృతం చేస్తుంటే మండల హామీల మీద గెలిచిన సర్పంచ్, ఎంపిటీసీలు ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా ఉద్యమాన్ని నీరుగార్చే విధంగా దొంగ నాటకాలు తెరలేపడం, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు మరో టెంటు వేసుకుని మల్లంపల్లి ప్రజలను మోసం చేసే ప్రయత్నం ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరని, మండలం ఏర్పాటు చేయని పక్షంలో ప్రజలు మీ రాజకీయ పునాదులు కదిలించే విధంగా సాధన సమితితో కలిసి ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.కార్మిక సంఘాలు ఏకమై రవాణా వ్యవస్థ దిగ్బంధం చేస్తామని ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు కళ్లుతెరిచి ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాస్కె దశరథం, హమాలి సంఘం నాయకులు మంద సారంగం, కందికొండ సుధాకర్, సదిరం సామెల్,కందికొండ మల్లయ్య, ఒరుగంటి రమేష్, కూచన సురేష్, రచ్చ రాజేందర్, చంద్ర లక్ష్మయ్య, అన్నబోయిన రాజయ్య, సాధన సమితి నాయకులు గోల్కొండ రాజు, కానుగంటి సతీష్, అనిల్ రెడ్డి, సంపత్, చందా రాము, బక్కి నాగరాజు, తోటకూరి శ్రీకాంత్, బాబుల్, జింక వేణు, మాచర్ల రాజు, అల్లపు రాజు, చిమ్మని నరేష్, గొట్టెముక్కుల రాకేష్ వర్మ, బలుగు గణేష్, దాసరి వెంకటేష్, నల్లెల రాజేష్. అఖిల పక్ష నాయకులు ల్యాద శ్యామ్‌రావు, చిట్టి రెడ్డి రాంరెడ్డి, గోల్కొండ రవి, చెరుకుపెల్లి శ్రీకాంత్ రెడ్డి, ముత్యాల వెంకటేశ్వర్లు, కందగట్ల ప్రదీప్, కర్ణాకర్ రెడ్డి, గూడెపు రాజిరెడ్డి, ల్యాద లక్ష్మణ్, రాజేశ్వర్ రావు, భాషబోయిన సురేష్, తాళ్లపెల్లి సాంబన్న, కొంగరి నరేందర్, కొంగరి పైడి, లద్దునూరి రాజశేఖర్, మంద చింటు పాల్గొన్నారు.




## గణేష్ మండపాలకు విద్యుత్ అనుమతులు తప్పనిసరి

**విద్యుత్ శౌర్యానికి పాల్పడితే చర్యలు**

**వెంకటాపూర్ ఏ.ఈ మార్త సురేష్**

**వెంకటాపూర్ లైన్ మెన్ మొగిలి వేణు**

*వెంకటాపూర్, సెప్టెంబర్, ప్రభాతవార్త :*

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాలలో ఏర్పాటు చేసుకునే గణేష్ మండపాలకు విద్యుత్ అనుమతులు తప్పకుండా తీసుకోవాలని వెంకటాపూర్ విద్యుత్ ఏఈ మార్త సురేష్, లైన్ మెన్ మొగిలి వేణు తెలిపారు. యువజన సంఘాలు ఏర్పాటు చేసుకున్న గణేష్ మండపాల దగ్గరికి వెళ్లి నిరా ్వహకులకు విద్యుత్ వాడకం, అనుమతుల గురించి తమ సిబ ్బందితో బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు పర్మిషన్ లేకుండా కరంటు వైర్లు, హుక్కింగ్ వేయడం, నేరుగా ఇండ్ల నుండి కనెక్షన్ తీసుకోవడం నేరమని వారు తెలిపారు. మండపం ఏర్పాటు చేసే నిర్వాహకులు విద్యుత్ ఏఈని లేదా లైన్ మెన్ సంప్రదించి డబ్బులు చెల్లించి రసీదు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అలా కాకుండా విద్యుత్ ను ఎలాంటి అనుమతులు లేకుండా వాడినట్లైతే వైర్లు తొలగిసా ్తమని వారు తెలిపారు. అయితే మండపాలు ఏర్పాటు చేసుకున ్న వారు కిలో వాట్ లోడ్‌కు రూ. 1560 లు, 1.5 కిలో వాట్ ్స లోడ్‌కు రూ. 2300 లు, 1.5 కిలో వాట్ నుండి 2 కిలో వాట్స్ లోడ్‌కు రూ. 3020 లు, రెండు కిలో వాట్స్ లోడ్ మించితే రూ. 3020 లు తో పాటు ప్రతి కిలో వాట్ లోడ్‌కు రూ. 1560 లు చెల్లించాలని వారు పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించి నిర్వాహకులు ఎలాంటి అనుమతులు లేకుండా కరంటును వినియోగిస్తే పోలీసులకు ఫిర్యాదు చేసి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఏఈ, లైన్ మెన్‌లు హెచ్చరించారు. కాగా గణేశ్ మండపాలకు ఫోకస్ లైట్స్, లౌడ్ స్పీకర్లు, డెకరేషన్ లైట్స్, ఇతర విద్యుత్ ఉపకరణాలను అద్దెకిచ్చే డిజె టెంట్ హౌస్ వారు విద్యుత్ శాఖ అనుమతులు చూపిస్తేనే పరికరాలను అద్దెకివ్వాలని వారు సూచించారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రాణం పోస్తున్న ఉపాధ్యాయులు

**విద్యార్థులచే వర్క్ షాపు నిర్వహణ**

**మట్టి వినాయకుల తయారు చేసిన విద్యార్థులు**

*ములుగు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

గోవిందరావుపేట మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేశారు. డ్రాయింగ్ క్రాఫ్ట్ టీచర్ కొత్త వెంకటేశ్, ఆంగ్ల ఉపాధ్యాయుడు సి.హెచ్. మల్లయ్య విద్యార్థులకు వర్క్ షాపు నిర్వహించి ప్రతిమలను తయారు చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంజ రాజేశ్వర్ రావు చేతుల మీదుగా ఈ మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాలు ప్రతిష్టించాలని, విద్యార్థులకు అవగాహన కల్పించే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొలుగూరి రమేష్, దామరాజు సమ్మయ్య, బూతూ్కరి శ్యాం సుందర్ రెడ్డి, భూక్య సరిత, ముదుంబ వెంకటరమణ మూర్తి, శ్రీరాముల శ్రీనివాస రావు, సుతారి మురళీధర్, పూసం శ్రీదేవి, రాయబారపు దీప్తి పాల్గొన్నారు.

**పర్యావరణానికి ప్రాణం పోస్తున్న ఉపాధ్యాయులు...**

చల్వాయి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి యేటా వినాయక చవితికి విద్యార్థుల చేత మట్టి వినాయకులను తయారు చేయించి పంపిణీ చేస్తున్నారు. అలాగే విద్యార్థులకు ప్లాస్టిక్ రహిత సమాజంపై సైతం అవగాహన కల్పిస్తున్నారు. ఉపాధ్యాయులు చేస్తున్న ఇలాంటి కార్యక్రమాల పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిది పేద ప్రజలకు వరం

**పేద ప్రజల సంక్షేమమే సిఎం కేసిఆర్ లక్ష్యం**

**టిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి**

*వెంకటాపూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరంలాంటిదని టిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి అన్నారు. ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ చొరవతో లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన జె. రాజయ్యకు రూ. 60 వేలు సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా మండల పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్యలతో కలిసి గురువారం లబ్దిదారునికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే సిఎం కేసిఆర్ లక్ష్యమని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొంది ఆర్థికంగా అప్పుల పాలైన వారిని ఆదుకునే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎంఆర్ఎఫ్ ప్రవేశపెట్టిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపేట సర్పంచ్ గట్టు కుమారస్వామి, డీసీసీబి డైరెక్టర్ ఎర్రబెల్లి గోపాల్ రావు, మేడారం ట్రస్టుబోర్డు చైర్మన్ తండ రమేశ్, రైతు బంధు సమితి గ్రామ కమిటీ అధ్యక్షులు వీరగాని సాంబయ్య, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ సాద యాదగిరి, జాగృతి జిల్లా నాయకులు అంతటి రాము, మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్, గ్రామకమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, బూర్గుపేట ఎంపీటీసీ మధూకర్, నాయకులు వెంగళ రమేష్, అంతటి రాజు, అజ్మీర్ సదర్ లాల్, రెడ్డి మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## సప్లిమెంటరీలోనూ మంగపేట కాలేజీ ప్రభంజనమే

**విధ్యార్ధులను అభినందించిన ప్రిన్సిపాల్**

*మంగపేట సెప్టెంబర్01, ప్రభాతవార్త*

ఇంటర్ ప్రధమ, ద్వీతీయ సంవత్సరం ఏపరీక్షలు జరిగిని ములుగు జిల్లా స్థాయిలో అధిక మార్కులు సాధిస్తూ మంగపేట జూనియర్ కళాశాల కార్పోరేట్ కాలేజీలకు దీటుగా నిలబడుతుందంటే ఆకాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఏవిధంగా కృషి చేస్తున్నారో అర్ధమవుతుంది. మారుమూల మండలంలో అరకోర వసతులతో ఉన్న కాలేజీలో ఈవిధంగా మార్కులు సాధించడం సాధ్యంకాని విషయమైనా ఉన్న వసతులతోనే విద్యార్ధులకు క్రమ శిక్షణతో భోధన చేస్తూ ముందుకు వెళ్ళుతున్నారు మంగపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అదే విధంగా మంగపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో విధ్యార్ధులు ప్రభంజన సృష్టించారు.



ఆగస్టు నెలలో జరిగిన ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ప్రధమ సంవత్సరం పరీక్షల్లో ఎక్కటి సరోనీ–శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విధ్యార్ధులు ప్రభంజనం సృష్టించారని అద్భుతమైన ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ గూళ్ళ వెంకటయ్య అన్నారు. కళాశాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన కళాశాల విధ్యార్ధులకు గురువారం కళాశాల ఆవరణలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ప్రధమ సంవత్సరంలో బైపీసీ ఆంగ్ల మాధ్యమం చదువుతున్న గుమ్మడాల నీలిమా 440 మార్కులకు గాను 420మార్కులు సాధించి 97.9శాతం ఉత్తీర్ణతతో కళాశాల టాపర్‌గా నిలిచింది. ఎంపీసీ ఆంగ్ల మాధ్యమంలో దంతనపల్లి మానస 470మార్కులకు గాను 448మార్కులు సాధించి 95.3శాతంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. బైపీసీలో గుర్రాల హేమలత 417, ఎంపీసీలో మహ్మద్ రోషన్ సఫ్రిన్ 445, ఎంపీసీలో కొంచెం రూపకల 442, బైపీసిలో పసుపులేటి ప్రభాసిని 414, గుద్దేటి అఖిల 410, బత్తుల సౌమ్య 405, ఎంపీసీలో భాష్య శరణ్య 427, సిఇసీ షేక్ ఫర్ధీన్ 421 మార్కులు సాధించిన విధ్యార్ధులను కళాశాల ప్రిన్సిపాల్ గుండ్ల వెంకటయ్య శాలువాలతో సత్కరించి బహుమతులను అందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విధ్యార్ధులు నిరంతరం ఏకాగ్రతతో అధ్యాయనం చేయాలని సూక్ష్మమంగా పరిశీలన ఆత్మ విశ్యాసంతో ఏదైనా సాధించ వచ్చని ఉధ్భోదించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు రేణుకాదేవి, జ్యోతిర్మయి, శైలేందర్, లక్ష్మణ్, అశోక్, సతీష్‌కుమార్, అనీల్‌కుమార్ కురుమిళ్ళ శ్యామ్‌కుమార్, నరేష్ విధ్యార్ధులు తదితరులు పాల్గోన్నారు.

## సామాజిక న్యాయవేదిక ములుగు మండల అధ్యక్షుడు లింగస్వామి

*ములుగు టౌన్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*

సామాజిక న్యాయవేదిక ములుగు మండల అధ్యక్షుడుగా కొండబోయిన లింగస్వామిని జిల్లా అధ్యక్షుడు చల్ల లింగయ్య నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని జీవంతరావుపల్లి గ్రామానికి చెందిన లింగస్వామి ముదిరాజ్ సామాజిక వర్గానికి చేస్తున్న సేవలను గుర్తించి నియమించామని తెలిపారు.

# రాష్ట్రంలో అరకోటికి చేరిన ఆసరా పెన్షన్లు

## పెన్షన్‌దారులకు గుర్తింపుకార్డులు ఇస్తున్న ఏకైక రాష్ట్రంతెలంగాణ
## లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనంచేసిన మంత్రి



**పాలకుర్తి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆసరా పెన్షన్ల సంఖ్య అరకోటికి చేరిందని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిపెన్షన్ ఇస్తున్న దాఖలాలు లేవని, ఇది తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ మాటతప్పని పనితీరుకు, మడమతిప్పని నిజాయితీకి ఒక ఉదాహరణ మాత్రమేనని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కొత్త ఆసరాపెన్షన్ దారులకు పెన్షన్లు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యతో కలిసి అందచేశారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ వచ్చేనాటికి 20లక్షలుగా ఉన్న పెన్షన్ల సంఖ్యను తెలంగాణ వచ్చాక 40లక్షలకు పెంచామని మంత్రి తెలిపారు. తాజాగా 65సంవత్సరాల వయసు నుంచి 57సంవత్సరాలకు కుదిస్తు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా మరో పదిలక్షల మందికి కొత్తగా పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ మొత్తం సంఖ్య యాభైలక్షలకు దరిదాపులకు చేరిందని అన్నారు. కేంద్రం 200కోట్లు మాత్రమే ఇస్తూ ఆరులక్షల మందికి పెన్షన్లు అందచేస్తుందని, అదే తెలంగాణ ప్రభుత్వం 50లక్షల మందికి ఏడాదికి 1200కోట ్ల రూపాయలను ఖర్చు చేస్తుందని మంత్రి తెలిపారు. ఉమ్మడిరాష్ట్రంలో 200రూపాయలకు మించని పెన్షన్‌ను రెండుసార్లు పెంచి వృద్ధులకు ఇతరులకు 2016, దివ్యాంగులకు 3016ఇస్తున్నామన్నారు. బీజేపీ పాలిత కాంగ్రెస్ పాలితరాష్ట్రాల్లో 100నుంచి 500కు మించడం లేదని మంత్రి వివరించారు. రాష్ట్రంలో వినూత్నంగా రూపొందించి అమలుచేస్తున్న అన్ని పథకాలకు మానవీయకోణాన్ని జతచేశారని అందులో భాగంగా పెన్షన్‌దారులకు గతంలో ఎప్పుడు ఎక్కడలేని విధంగా పెన్షన్లు అందచేస్తున్నారని అన్నారు. టీఆర్‌ఎస్ పథకాలను కాపీకొట్టిన పార్టీ బీజేపీ పార్టీ అని, లేనిగొప్పలు చెప్పుకుంటు బీజేపీ దాంబికాలు కొడుతున్నదని మంత్రి ఎద్దేవాచేశారు. జనగామ జిల్లాలో గతంలో మంజూరైన పెన్షన్లు 64,515, ప్రస్తుతం కొత్తగా మంజూరైన పెన్షన్లు 18,522మొత్తం 83,037పెన్షన్లు. పాలకుర్తి నియోజకవర్గంలో గతంలో మంజూరైన పెన్షన్లు 33,720, ప్రస్తుతం కొత్తగా మంజూరైన పెన్షన్లు 11,250 మొత్తం 44,970పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం మంత్రి జిల్లా కలెక్టర్ శివలింగయ్య కొత్తపెన్షన్ లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ హమీద్, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, డీఆర్‌డీఓ పీడీ జి.రాంరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మదార్, మార్కెట్ చైర్మన్ ముస్కు రాంబాబు, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు బక్కపుల్లయ్య, గిరగాని హేమలత, జలగం నాగభూషణం, బానోతు క్రాంతి, ఎంపీటీసీలు డి.శారద, ఎ.పురుషోత్తం, పుష్పలీల, యాదగిరి, మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నాబార్డు ఆర్థిక అక్షర సదస్సులో పాల్గొన్న మంత్రి



**కొడకండ్ల, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో గురువారం విద్యార్థుల విదేశీ చదువులకు డీసీసీబీ బ్యాంక్ ద్వారా విద్యార్థుల చదువులకు రుణాలు మంజూరు, అయ్యాయని, రైతులు ఆర్థిక అభివృద్ధి చెందాలని కేసీఆర్ ప్రభుత్వం కృషిచేస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. రైతుల ఆర్థిక అభివృద్ధికి, వారి పిల్లల విదేశీ చదువులకు డీసీసీబ్యాంక్ సేవలు అభినందనీయం అని కొనియాడారు. బీజేపీ పాలిత ప్రాంతాలలో ఎటువంటి సంక్షేమ పథకాలు లేవని, మన రాష్ట్రంలో అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందుతన్నాయని తెలిపారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో చేయని అభివృద్ధి అన్నిపథకాలు ఉన్న మన తెలంగాణలో చేస్తాం అనడం శోచనీయం అన్నారు. ఆసరాపెన్షన్లు అందించామని, అర్హత ఉండి రానివారు ఎవరైనా ఉంటే మరలా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కె.వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ ధరావత్ జ్యోతి రవీంధ్రనాయక్, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, జడ్పీటీసీ కెలోతు సత్తెమ్మ, భిక్షపతి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పి.మధుసూదన్, రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము తదితరులు పాల్గొన్నారు.

## వరదలతో కొట్టుకుపోయిన
## కల్వర్టు రోడ్డు దాట లేక ఇబ్బందులు

**పెద్దవంగర, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త**

మండలంలో తెల్లవారుజామున పడ్డ వర్షాలతో వాగులు వంకలు పొంగి పోర్లుతున్నాయి. వాగులు, చెరువుల మత్తడులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద నీరు భారిగా చేరడంతో చెరువులు నిండుకుండల్లా మారాయి. తెల్లవారుజామున కురిసిన వర్షానికి అవుతాపురం చెరువు మత్తడి ఉధృత్తంగా రావడంతో కల్వర్డు కొట్టుకుపోయి రాకపోకలు బంధు అయినాయి. ఇంతకు ముందు పడ్డ వర్షానికే అది కొట్టుకొని పోగ స్థానిక పడమటి తండ సర్పంచ్ పటేల్ నాయక్ తన సోంత నిధులతో కోంత మరమ్మత్తు చేశారు. నిన్న కురిసిన వర్షానికి మళ్లి కోట్టుకొనిపోయింది. వర్షాలు వరదల కారణంగా గట్లకుంట, అవుతాపురం మధ్య ప్రధాన రహదారి పోయే వాహానా దారులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులే కాకుండా హైదారాబాద్‌కు పోయే ప్రయాణీకులు, రైతులు, తోర్రుర్ పట్టణ కేంద్రానికి పోయే స్కూల్ బస్సులు, పిల్లలు నానా అవస్థలు పడుతున్నారు. రాత్రి



సమయంలో వర్షం పడితే ఆ రోడ్డుగుండా పోవాలంటే రైతులు, వాహన దారులు గజగజ వణుకుతున్నారు. స్థానికులు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తిసుకుపోయిన పరిస్థితి మారడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనాప్రజాప్రతినిధులు చోరవ తిసుకొని కల్వర్టు మరమ్మత్తును తోందరగా చేయాలని స్థానిక రైతులు, వాహనదారులు కోరుతున్నారు.

## స్టేట్ అథ్లెటిక్ యూత్ చాంపియన్‌షిప్‌కు
## మోడల్‌స్కూల్ విద్యార్థుల ఎంపిక





**జఫర్‌గడ్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** జఫర్‌గడ్ మోడల్‌స్కూల్ విద్యార్థులు హన్మకొండ జెఎన్‌ఎస్ స్టేడియంలో జరిగిన స్టేట్ అథ్లెటిక్ యూత్ చాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ దేవులపల్లి శ్రీకాంత్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్‌స్కూల్‌కు చెందిన విద్యార్థులు వాంకుడోతు బైపీసీ ద్వితీయసంవత్సరం నాగేశ్వరి , సీఈసీ ద్వితీయసంవత్సరానికి చెందిన పి.రాజేష్ 1500మీ. 400మీ. రిలె రన్నింగ్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. మారుమూల ప్రాంతం నుంచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు జఫర్‌గడ్ మోడల్‌స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉందని, రాష్ట్రస్థాయి క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ఆడాలి అంటు ప్రిన్సిపాల్ శ్రీకాంత్ ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం ఎంపికైన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులను ప్రశంసించి అభినందించారు.

## మార్కెట్‌లో సిసి నిర్మాణాలు చేపట్టాలి : సిపిఎం



**నెల్లికుదురు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో రైతుల ధాన్యం పాడుకాకుండా ఉండేందుకుగాను మార్కెట్‌లో సిసి నిర్మాణాలు చేపట్టాలని సిపిఎం మండల నాయకులు ఇసంపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ పరిస్థితులను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.

నెల్లికుదురు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ పేరుకు మాత్రమే మార్కెట్‌గా పేరుందికానీ, మారే ్కట్‌లో రైతులు ధాన్యం తెచ్చుకుంటే మార్కెట్‌లో బురుధ, నీటి గుంటలు తప్ప ఏసౌకర్యం లేదన్నారు. ప్రభుత్వం మార్కెట్‌లలో కూడ వరిధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో రైతులు ధాన్యం విక్రయించుకోవడానికి తెచ్చుకున్న ధాన్యం వర్షం మాత్రం బురుధనీటికి సమర్పించుకుని తీవ్రనష్ట పోతున్నారన్నారు. దీనికి తోడు మార్కెట్‌లోకి పోవడానికి కనీసం సిసిరోడ్డు కూడ లేకపోవడం బాదాకరం అన్నారు. ప్రభుత్వం రైతులకు అన్ని చేస్తున్నాం అంటుంది తప్పా, రైతులు ధాన్యం విక్రయించుకునే రైతు మార్కెట్‌లను గాలికొదిలేయడం ఏమిటనీ ప్రశ్నించారు ? ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వర్షాకాలం పంటలు వచ్చేలోపు మార్కెట్‌లో ధాన్యం విక్రయించుకునేందుకుగా వీలుగా మార్కెట్‌లో సిసి రోడ్డుతోపాటు మార్కెటంతా సిసి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులో ప్రత్యేక కార్యచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట నర్సయ్య, మల్లేష్, శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఎన్‌ఆర్‌కెఎస్ గ్రామకమిటీ ఎన్నిక

**పాలకుర్తి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో భవన నిర్మాణరంగాల కార్మికసంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గురువారం సమావేశమై ఆసంఘం మండలశాఖ అధ్యక్షుడు మామిండ్ల సోమయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఈరెల్లి కుమార్, అధ్యక్షుడుగా గాదరి నర్సింగరావు, ఉపాధ్యక్షుడుగా గాదరి ఏసోబు, ప్రధాన కార్యదర్శిగా గాదరి యాకయ్య, సహాయ కార్యదర్శిగా గాదరి వెంకటస్వామి, కోశాధికారిగా గాదరి మల్లేశ్, సభ్యులుగా నర్సయ్య, స్వామి, సింగపురం శ్రీను, పెద్దాపురం కర్రయ్య, బోళ్ల భిక్షపతిలతోపాటు పలువురిని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు గాదెపాక మహేందర్ పాల్గొన్నారు.



## పెన్షన్లు మంజూరి చేయడంలో ప్రభుత్వం విఫలం

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

అర్హులైన వారందరికి పెన్షన్లు మంజూరి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సిపిఎం మండల కార్యదర్శి నమిండ్ల స్వామి అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేటలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో పెన్షన్‌ల మంజూరి గందరగోళంగా మారిందన్నారు. పెన్షన్‌ల మంజూరి కోసం ఎంపిడివో కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాల క్రితమే దరఖాస్తులు చేసిన అర్హులైన వారికి మంజూరి కాలేదన్నారు. వారంతా దరఖాస్తు చేయడమే గాక ఆన్‌లైన్‌లో సైతం పేరు నమోదు చేసుకున్నారన్నారు. అలాంటి వారికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దీనిపై ప్రజల్లో పలు అనుమానాలు సందేహాలు నెలకొన్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అర్హత కలిగిన వారందరికి పెన్షన్లు మంజూరి చేయాలని పేర్కొన్నారు.

# కొత్త పెన్షన్లతో ముసలవ్వల మోమున ముసిముసి నవ్వులు

**-వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళల బతుకుల్లో కొత్త వెలుగులు**

**-పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ**

**-వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మేయర్**



*పోచమ్మమైదానం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 12వ డివిజన్‌లోని దేశాయి పేటకు చెందిన నూతన ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పింఛన్ లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి కొత్త పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, నగర మేయర్ గుండు సుధారాణి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు ఆసరా పించన్లు అందజేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి పేదవారి ఇంటికి పెద్ద దిక్కుగా నిలిచారన్నారు. వృద్ధాప్యంలో వృద్ధులు ఎవరి ముందు చేయిచాచకుండా ఆత్మగౌరవంతో బ్రతికేలా రూ. 2016/-ల పించన్, దివ్యాంగులకు రూ. 3016/-ల పింఛన్ అందజేస్తున్నారన్నారని, సమైక్య పాలనలో 200 ఫించన్ రావాలంటే కాలయాపన, లంచాలు ఇవ్వాల్సి వచ్చేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఇటీవల నూతనంగా రాష్ట్రంలో రూ. 10లక్షల పై చిలుకు లబ్ధిదారులకు కొత్త ఫించన్లు అందజేస్తున్నారని, అర్హత ఉండి రాని వారికి తిరిగి పించన్లు తప్పక అందజేస్తామని అర్హులందరికి కొత్త ఫించన్లు అందుతాయని ఎవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే స్థానిక ప్రజలకు భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు ఫించన్లు అందిస్తుంటే కొన్ని పార్టీలు ఉచిత పథకాలు ఇవ్వకూడదంటూ ఫించన్లను, ఉచిత సంక్షేమ పథకాలను రద్దు చేయించే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పేద ప్రజల ఆత్మబంధువు కేసీఆర్‌కు మనమంతా అండగా నిలవాలని ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వంలో, మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశనంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజవర్గాలు సుభిక్షంగా అభివృద్ధి పరంగా దేశంలోనే ప్రథమ స్థానంలో దూసుకుపోవడం ఖాయమని ఆయన తెలిపారు. అనంతరం 17 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ. 17,01,972/-ల విలువ గల కళ్యాణ లక్ష్మీ చెక్కులను పేదింటి ఆడబిడ్డలకు స్వయంగా ఎమ్మెల్యే, స్థానిక కార్పోరేటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ కావటి కవిత రాజు యాదవ్, 34వ డివిజన్ కార్పోరేటర్ దిడ్డి కుమారస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు, డివిజన్ అధ్యక్షులు సోల రాజు గణపతి, ముఖ్య నాయకులు సోల రవి, డివిజన్ నాయకులు శివ, శంకర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ బిపాస్‌ను పటిష్టంగా అమలు చేయండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**-నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరించాలి**

**-పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షా సమావేశం**

*పోచమ్మమైదానం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*



భవన నిర్మాణ అనుమతుల మంజూరులో టీఎస్ బిపాస్ నిబందనలను పటిష్టంగాఅమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారులతో సమావేశమై టీఎస్ బిపాస్ అమలు, అనుమతుల మంజూరు, కోర్టు కేసుల పెండింగ్, అక్రమకట్టడాలు, అనధికారిక లేఔట్‌ల గుర్తింపు, చర్యలు, టీఎస్ బిపాస్ పెండింగ్, శిథిలావస్థ భవనాల తొలగింపులు మొదలగు అంశాలను సర్కిళ్ల వారీగా సమీక్షించి సమర్థవంతంగా చర్యలు చేపట్టుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ టీఎస్ బిపాస్ ద్వారా భవని నిర్మాణ అనుమతుల మంజూరుకు ముందు నిబంధనల ప్రకారం అన్ని దస్తావేజులను పరిశీలించి తదుపరి మంజూరి నిమిత్తంపై అధికారులకు ఫార్వర్డ్ చేయాలని టీపీబీఓలను ఆదేశించారు. నేటివరకు టీఎస్‌బీపాస్‌లో 7452 దరఖాస్తులు రాగా 4925 మంజూరు చేయడం జరిగిందని, 367 మంజూరు ప్రక్రియలో ఉన్నాయని, మిగిలిన ధరఖాస్తులకు షార్ట్ ఫాల్, ఫీ పెండింగ్‌లో ఉన్నాయని, 1759 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని సిటీ ప్లానర్ వెంకన్న వివరించగా, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని వారికి సూచించారు. అదేవిధంగా హైకోర్టు, లోకాయుక్త నుంచి వచ్చిన ఆదేశాల అమలు చేస్తు గడువులోగా అట్టి కోర్టుకేసులను పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా అక్రమ నిర్మాణాలు, డీవియేషన్, ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో జరగకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంలు సమర్థవంతంగా పనిచేయాలని సూచిస్తూ నిత్యం టౌన్ ప్లానింగ్ సిబ్బందిచే పర్యవేక్షిస్తూ అక్రమదారులకు ఎప్పటికప్పుడు నోటీసులు జారీ చేయాలని అధికారులు ఆదేశించారు. మహానగర వ్యాప్తంగా 404 శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలను గుర్తించి 220 భవనాలను తొలగించామని, మిగిలిన భవనాలను తొలగించుటకు వేగవంతంగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ సమావేవంలో పట్టణ ప్రణాళికా సిటీ ప్లానర్ వెంకన్న, ఉప కమీషనర్లు, శ్రీనివాస్ రెడ్డి, జోనా, లీగల్ ఆఫీసర్ శ్రీనివాస్, డీసీపీలు, ఏసీపీలు శ్రీనివాసరావు, శ్రీనివాస్, బషీర్, సుష్మా, టీపీఎస్, టీపీబీఓలు తదితరులు పాల్గొన్నారు.

## మహాఅన్నదాన కార్యక్రమంలో భాజపా నాయకులు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు

*పోచమ్మమైదానం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 27వ డివిజన్‌లోని యువజ్యోతి యూత్ అసోసియేషన్ అబ్బనికుంట వారు ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి గుండా నరసింహాస్వామి దంపతుల ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమంలో వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బీజేపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, తాబేటి వెంకన్న, కందిమల్ల మహేష్ నైనిష్, స్థానిక నాయకులు గుండా సుదర్శన్, జన్ను రవి, తమ్మిశెట్టి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## 28వ డివిజన్ కార్పోరేటర్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు

*పోచమ్మమైదానం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలు పిన్నవారి వీధి సువర్ణ కాంప్లెక్స్‌లో గత 40 సంవత్సరాలుగా గణపతి నవరాత్రులు స్థానిక కార్పోరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో సకల దేవతల ప్రతిమలతో భారీ సెట్టింగులమధ్య అంగరంగ వైభవంగా నవరాత్రి సందర్భంగా విశిష్ట పూజలు నిర్వహిస్తున్నారు. భారతదేశంలో ఉన్న దశావతార దేవాలయాలను గతంలో రూపొందించిన విధంగానే ఈ సంవత్సరం కూడా దశావతారాలతో పాటు ప్రసిద్ధి గాంచిన యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి ఆలయ సెట్టింగులను వేయడం జరిగింది. ముఖ్యంగా ఫ్రెండ్స్ యూనిట్ నినాయకుడు గత 40 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక కార్పోరేటర్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పూజా కార్యక్రమంలో గందె కల్పన నవీన్, కొలిపాక శ్రీనాథ్, గందే శ్రీనాథ్, శ్రీకాంత్, పిన్న శివకుమార్, భార్గవ రాం, కళ్యాణ్ భగల్, బొడ్డ రవీంధ్రనాథ్, వినోద్, విజయ్, అనిల్, నాగేందర్, మురళి, వేణు, సుధీర్, వినయ్ అప్పుల అనిల్, తాటికొండ రాము, గాని కరుణాకర్, ఆకుతోట సంజు తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

*పోచమ్మమైదానం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ మహానగరంలోని తూర్పు నియోజకరవ్గ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ క్యాంపు కార్యాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు విశిష్ట పూజలతో ఘనంగా ప్రారంభించారు. ఈ గణపతి నవరాత్రి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేందర్ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆ గణనాధునికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, కార్పోరేటర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పత్తిని పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**-పత్తికి రసం పీల్చే పురుగుల బెడద**

*భీమదేవరపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*



మండల పరిధిలోని గ్రామాల్లో పతినత పంటను జిల్లా వ్యవసాయ అధికారులు పరిశీలించారు. గురువారం మండల వ్యవసాయ అధికారులు పరిశీలించారు .గురు వారం భీమదేవరపల్లి గ్రామాల్లో జిల్లా ఏఓ టెక్నికల్ అధికారి రాజ్‌కుమార్ పత్తి పంటను పరిశీలించి రసంపీల్చే బెడద ఉధృతంగా ఉందని వాటిని నివారించేందుకు వ్యవసాయ యాజమాన్య పద్దతులు పాటించాలని రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు క్రిస్టులైట్ ఆశాదీప్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేశాయిపేట వర్తక సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

*పోచమ్మమైదానం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్‌లో దేశాయిపేట వర్తకసంఘం వారు ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జగదీష్ క్యాటరింగ్, పరమేశ్వర్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాఅన్నదాన కార్యక్రమంలో దేశాయిపేట వర్తక సంఘం శాశ్వత అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్ పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ సురేష్ కుమార్ జోషి, 22వ డివిజన్ ఇంచార్జ్, టీఆర్ఎస్ జిల్లా నాయకులు మావురపు గీత విజయభాస్కర్ రెడ్డి, దేశాయిపేట వర్తక సంఘం కమిటీ పెద్దలు, కమిటీ మెంబర్స్, గణపతి వర్తక సంఘం అధ్యక్షులు, కమిటీ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు. ఈ మహాఅన్నదాన కార్యక్రమంలో సుమారు 500 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.




# విఘ్నేశ్వరుడికి వినతిపత్రం



**లింగాలఘణపురం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**
లింగాలఘణపురం మండలంలో వీఆర్ఏల పేస్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలని 39రోజులుగా వీఆర్ఏలు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. సమ్మెలో భాగంగా లింగాలఘణపురం మండలకేంద్రంలో దొడ్డికొమురయ్య విగ్రహం ముందు గణపతి మండపంలోని గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్ఠించిన వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం విజ్ఞాపణలతో కూడిన వినతిపత్రంను సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా వీఆర్ఏలకు పేస్కేల్ వరి ్తంపచేస్తూ వెంటనే జీవో విడుదల చేసేందుకు మార్గం సుగమం చేసేందుకు గణపతిపూజ నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏల మండల అధ్యక్షుడు ఎండి.అజీముద్దీన్, జిల్లా జేఏసీ కోకనీ ్వనర్ బానోతు రాజన్న,సంఘం జిల్లానాయకులు తాళ్ల రాఘవరెడ్డి, జగ్గంకృష్ణ, అనిల్, ఉపాధ్యక్షుడు పి.మహేందర్, సెక్రటరీ డి.సంధ్య, కిరణ్, సభ్యులు, నరేష్, శ్రీలత, జయశ్రీ, రాజు, దండురాజు, భాస్కర్, సరిత, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## కడియంశ్రీహరి తాటికొండ రాజయ్య దొందు దొందే

### టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**
ఒకే పార్టీలో ఉంటూ ప్రజాసంక్షేమం పక్కనపెట్టి ఒకరినొకరు దూషించుకుంటున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య దొందు దొందేనని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్ విమర్శించారు. గురువారం డివిజన్‌కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కడియం శ్రీహరి 360మందిని ఎన్‌కౌంటర్‌చేయించాడని ఎమ్మెల్యే రాజయ్య అంటాడు.. రాసలీలలు రాజయ్య చిట్టా తనవద్ద ఉన్నదని కడియం శ్రీహరి అంటారు. వీరిద్దరూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి పట్టిన చీడపురుగులని, ప్రజలు వీరిని తరిమికొట్టాని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈఇద్దరు నియోజకవర్గాన్ని ఏలిన వారే కానీ ఇక్కడ ఒక బస్సుడిపోలేదు, ఫైర్‌స్టేషన్‌లేదు, వందపడకల ఆస్పత్రి, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ తీసుకాలేని దద్దమ్మలని ఆరోపించారు. సీఎం ఇచ్చిన మాట ప్రకారం పేస్కేల్ జీవో విడుదల చేయాలని పేస్కేల్ జీవో విడుదల చేయాలని నలభైరోజులుగా నిరవధిక సమ్మెచేస్తుంటే వారి గురించి పట్టించుకునే నాథుడు లేదని ఆరోపించారు. ఆ ఇద్దరు నియోజకవర్గాన్ని నేను అభివృద్ధిచేశానని గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ ఎక్కడ అభివృద్ధి జరిగిందే చూపించాలని డిమాండ్‌చేశారు. ప్రజలను తప్పుదోవపట్టిస్తున్న వారు వాళ్లకు వాళ్లే బర్తరఫ్ అవుతారా లేక సీఎం కేసీఆర్ ఇద్దరిని బర్తరఫ్ చేస్తారో ఆలోచించుకోవాలన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రానున్న రోజుల్లో రాష్ట్రంలోనియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్సీ కడియం, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బుద్ధితెచ్చుకుని నియోజకవర్గప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో చేపూరి చిరంజీవి, రాజారపు ఏలియా, నలిమేల ఏలియా, రాజ్‌కుమార్, రామచందర్, శ్యాంబాబు పాల్గొన్నారు.



# సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

## నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర శాఖ ఆదేశానుసారం జనగామ జిల్లాలోని 12మండలాల ఉపాధ్యాయులు కొత్త పెన్షన్‌విధానానికి వ్యతిరేకంగా గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసనను తెలియచేశారు. అనంతరం జిల్లాలోని పీఆర్‌టీయుటీఎస్ అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో 12మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులు పాల్గొని అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీదకు మెమోరాండం అందచేశారు.కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సీపీఎస్‌ను రద్దుచేసి దానిస్థానంలో ఓపీఎస్‌ను ఓల్డ్‌పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలియచేయడం జరిగిందని, అదేవిధంగా పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కుఅని, పాత పెన్షన్ అమలు చేసి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రధాన బాధ్యులు సుడి సత్యనారాయణ, నరసింహులు, బి.సంతోష్‌కుమార్, బుగ్గారపు శ్రీనువాసు, ఎండి.జలీల్, అంబటి అంజయ్య, వి.బికోజి ప్రవీణ్, మండల కార్యవర్గ సభ్యులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులు గోపాల కృష్ణ, దుర్గాప్రసాద్, నర్సింహారెడ్డి, సోమరాజు, యాదగిరి, కేశవరావు,విజయపాల్, నర్సిరెడ్డి, అంజిరెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:**
సీపీఎస్‌కు వ్యతిరేకంగా పీఆర్‌టీయు జనగామ జిల్లాశాఖ పిలుపుమేరకు స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని అన్నిపాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై పెన్షన్ విద్రోహ దినంగా పాటించి నిరసన తెలియచేశారు. అనంతరం సీపీఎస్‌ను రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ స్థానిక తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్‌కు వినతిప్రతం అందచేశారు. కార్యక్రమంలో గిరెడ్డిప్రమోద్‌రెడ్డి, ఇనుగాల రపవీణ్‌కుమార్, బి.సూర్యప్రకాష్‌రెడ్డి, కొల్లూరి ప్రకాష్, రాజేంద్రప్రసాద్, సత్యప్రకాష్, వేణుగోపాల్,రఘు, లక్ష్మారెడ్డి, శాంతి, పరమేశ్వరి పాల్గొన్నారు.

**పాలకుర్తిలో..:**
ప్రభుత్వం నూతన పెన్షన్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పీఆర్‌టీయు రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపుమేరకు గురువారం సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ పాల్‌సింగ్‌కు వినతిపత్రం అందచేశారు.కార్యక్రమంలో సంఘం మండలశాఖ అధ్యక్షులు బైకాని వెంకన్న, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సంఘం నాయకులు పి.శోభారాణి, పి.నర్సయ్య, మంజుల, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఇ.రమేష్, నిర్మల, రామానుజం, విజయ్‌కుమార్, శోభారాణి, రవీందర్, గోపాల్, లక్ష్మణ్‌రావు, నరసింహస్వామి, పి.సోమన్న, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, వకులాదేవి, జయశ్రీ, నజీమా, అమరలింగేశ్వరి, మాధవి పాల్గొన్నారు.

**బచ్చన్నపేటలో..:**
సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.చంద్రశేఖర్‌రావు డిమాండ్‌చేశారు. పెన్షన్‌విద్రోహ దినంగా గురువారం కట్కూరు కాంప్లెక్స్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకుహాజరై నిరసన చేపట్టారు. ఈకార్యక్రమంలో టీఎస్‌యుటీ, టీపీటీఎఫ్,పీఆర్‌టీయు, టీపీయుఎస్ బాధ్యులు కనకయ్య, అంకుశావళి, గోపాలకృష్ణ, పృథ్వీరాజ్, వేణు, ఆర్.యాదగిరి, నరసింహారెడ్డి, ముత్తయ్యతోపాటు 50మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**జఫర్‌గడ్‌లో..:**
సీపీఎస్‌ను వెంటనే రద్దుచేయాలని ఉపాధ్యాయ సంఘాల పిలుపుమేరకు పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకుని కూనూరు, ఉప్పుగల్లు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా యుఎస్‌పీఎస్ రాష్ట్ర నాయకులు రంజిత్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరు పాల్గొన్నారు.

**కొడకండ్లలో..:**
పీఆర్‌టీయు మండలశాఖ ఆధ్వర్యంలో సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం కొడకండ్ల మండల రెవెన్యూఅధికారికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రామవజ్జల అనిల్, ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రమౌళి, జిల్లాకార్యదర్శి ధోర్నం ప్రభాకర్, కుంచం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

**రఘునాథపల్లిలో..:**
పీఆర్‌టీయు రాష్ట్ర, జిల్లాశాఖల పిలుపుమేరకు సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ రఘునాథపల్లి మండలశాఖ అధ్యక్షుడు బలభక్తుల పరిపూర్ణచారి ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలోని తహసీల్దార్ అన్వర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీధర్‌రెడ్డి, రవికుమార్, రాజసురేందర్, సంతోష్, సంపత్‌కుమార్, దేవేందర్‌రెడ్డి, తిరుమల్‌రాజు, సురేష్, రాజు, లక్ష్మి, షబానా, అంజుమ్, అనిత, రజని, రజిత,షాహేదాబేగం పాల్గొన్నారు.









# జిల్లావ్యాప్తంగా ఘనంగా కొలువుదీరిన గణనాథులు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**
జనగామ జిల్లాకేంద్రంతోపాటు, మండాలాలు, గ్రామాలలో, వీధివీధిన గణనాథులు ఘనంగా కొలువుదీరారు. బుధవారం వినాయక చవితి పురస్కరించుకుని వినాయకుడిని అంగరంగవైభవంగా అలంకరించిన మండపాలలో గణనాథులను ప్రతిష్ఠింప చేశారు. ఈసందర్భంగా ఆయా మండపాల నిర్వాహకులు మండపాలను విద్యుద్ధీపాలంకరణలతో వైభవంగా సుందరీకరించి గణనాథులకు ప్రత్యేక పిండివంటాకాలు నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పర్యావరణ పరిరక్షణ సందర్భంగా జనగామ పట్టణంలో ప్రముఖులు ప్రజలకు మట్టివినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్లాస్టర్‌ఆఫ్ ప్యారిస్‌తో తయారుచేసే విగ్రహాలతో కాలుష్యం ఏర్పడుతుందని, అందరు మట్టివినాయకులను ప్రతిష్ఠింపచేసుకుని పూజించాలని తెలిపారు. తొమ్మిదిరోజుల పాటు గణనాథుడికి ఒక్కోరోజు ఒక్కోనైవేద్యం సమర్పిస్తూ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తు గణనాథుడిని భక్తిశ్రద్దలతో ప్రజలు కొలుస్తారు.



**-పాలకుర్తిలో మంత్రి ప్రత్యేకపూజలు:**

**పాలకుర్తి :**
వినాయక చవితి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో గణనాథులు కొలువుదీరారు. బుధవారం రాత్రి అన్నిగ్రామాలలో వినాయక కమిటీ బాధుయలు భక్తిశ్రద్దలతో పూజలునిర్వహించి గణనాథులను ప్రతిష్ఠింపచేశారు. మండలకేంద్రంలోని గుడివాడ చౌరస్తా, రాజీవ్‌చౌరస్తాలలో గణనాథుని మండపంలో గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధ:గా మండలంలోని గౌడకాలనీలో ఎస్ఐ శ్రీకాంత్ ప్రత్యేకపూజలు నిర్వహించి దాత మహేష్ అందించిన టీషర్ట్‌లను పంపిణీ చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మంత్రికి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలోఆయా కమిటీ బాధ్యులుకె.రమేష్, దుర్గాప్రసాద్, చిట్యాల రఘు, మారంశ్రీనిఆస్, సోమన్న, అశోక్, శివ, సోమేశ్వర్, వెంకట్‌రాజు, వీరమనేని వెంకటేశ్వర్‌రావు, మల్లేశ్, పరమేశ్వర్, సోమన్న, వెంకన్న, రాజ్‌కుమార్, నరేష్, యాకయ్య, సోమయ్య, నర్సయ్య, భాస్కర్, సోమన్న, ఉప్పలాచారి, వేణుగోపాల్, సోమేశ్వర్, రవీందర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**జఫర్‌గడ్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**
మండలంలోని ఉప్పుగల్ గ్రామానికిచెందిన గాదెపాక అశోక్ అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని రిటైర్డ్ ఏఎస్ఐ రవీందర్ పరామర్శించి రూ.3వేలు ఆర్థికసాయంను కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జఫర్‌గడ్‌లో పనిచేసినప్పుడు అశోక్ తమవద్ద డ్రైవర్‌గా పనిచేశాడని, పేద కుటుంబానికి చెందిన అశోక్ మరణించడంతో వారి కుటుంబానికి సాయం చేయడం జరిగిందన్నారు.

# ఇల్లెందులో ఘనంగా గణపతి నవరాత్రులు ప్రారంభం





**ఇల్లెందు, ప్రభాతవార్త :** గణపతి నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఇల్లెందు పట్టణంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో ఆయా ప్రాంతాల వాసులు పందిళ్లు ఏర్పాటు చేసి వినాయక చవితి పండుగ పూజలు చేశారు. నిర్విఘ్నంగా నియోజక అభివృద్ధి పనులు సాగాలంటూ నాయకులు స్వామిని భక్తితో పూజించి మొక్కులు తీర్చుకున్నారు. పలు కార్యక్రమాల్లో ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి సభ్యుడు పులిగండ్ల మాధవరావు, ఇల్లెందు సీఐ బానోత్ రాజు, నాయకులు ఈసం నర్సింహారావు, జనగం కోటేవ్వరరావు, పలువురు టీఆర్ఎస్ నాయకులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొని ఘనంగా గణపతికి పూజలు చేశారు.

## వాడవాడలా గణేష్ ఉత్సవాలు

**-ఘనంగా ప్రారంభమైన నవరాత్రులు**
**-మండపాల్లో కొలువుదీరిన గణనాథులు**




**టేకులపల్లి, సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త):** గణేష్ నవరాత్రి ఉత్సవాలు బుధవారం నుంచి ఘనంగా ప్రారంభమైనాయి. వాడవాడలా బొజ్జ గణపయ్యలు మండపాల్లో కొలువుదీరారు. మండల కేంద్రమైన టేకులపల్లి గణేష్ మండపాని ఇల్లందు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ ,వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విదితోపాటు కోయగూడెంలో జిల్లా జెడ్పీఛైర్మన్ కోరం కనకయ్య ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. వినాయకచవితి పండుగ ఇల్లందు నియోజకవర్గంతోపాటు జిల్లా వ్యాప్తంగా చేస్తున్నారని, మండలంలోని అన్ని గ్రామాలల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ నవరాత్రుల వలన గ్రామాలల్లో చిన్నా పెద్ద కులమతం లేకుండ ఐక్యమత్యంగా జరుపుకోవాలని ఆయా కమిటీ బాధ్యులకు సూచించారు. మండలంలోని 36 పంచాయతీలలో గల గ్రామాలల్లో ఉత్సవ కమిటీ నిర్వాహకులు వివిధ రూపాల్లో గణనాథులను ఏర్పాటు చేశారు. మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి వాతవారణం నెలకొంది. చిన్నా పెద్ద తేడా లేకుండా బొజ్జ గణపయ్యలను దర్శించుకుని విఘ్నాలు తొలగాలని పూజలు చేశారు. మండలంలోని వీధి వీధినా వినాయక మండపాలను ఏర్పాటు చేసిన భక్తులు గణనాడుడిని ప్రత్యేకంగా పూజలు చేసి తమ భక్తిని చాటు కున్నారు. మండలంలోని పలు పంచాయతీలోని యువకులు వినాయక మాలను ధరించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆంతోటి వెంకటేశ్వరావు, స్థానిక సర్పంచులు, నాయకులు, గ్రామస్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఫీట్ 3 ప్రైవేటీకరణను అడ్డుకుంటాం



**టేకులపల్లి, సెప్టెంబర్1 (ప్రభాతవార్త):** కార్మిక ప్రజా సంఘాలను ఏకం చేసిన కోయగూడెం ఫీట్ 3 ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఇఫ్టూ జిల్లా అద్యక్షుడు డి.ప్రసాద్, యాకుబ్ షావలిలు హెచ్చరించారు. గురువారం గిరిజన కార్మిక సంఘాల సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్ 9నుండి కార్మిక సంఘాల జేఏసి ఆద్వర్యంలో జరిగే సింగరేణి కాంట్రాక్టు కార్మికులు తలపెట్టిన నిరవదిక సమ్మెను ఇఫ్టూ బలపరుస్తుందని అన్నారు. రాష్ట్రంలో వీఆర్ఏల సమస్యలను , కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాద్యాక్షులు మధుసూదన్‌రెడ్డి, గోనెల రమేష్, సతీష్, పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, మల్సూర్, చంద్రశేఖర్ , ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల ఆకస్మిక తనిఖీ

**టేకులపల్లి, సెప్టెంబర్1 (ప్రభాతవార్త):**



టేకులపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిఐఈవో బి. సులోచన రాణి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలో అడ్మిషన్స్ నమోదు కావడం లేదని అడ్మిషన్స్ పెంపొందుటకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రతి అధ్యాపకుడు పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇంటికి వెళ్లి అడ్మిషన్స్ అయ్యే విధంగా కళాశాల గురించి వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కల్పన, అధ్యాపకులు, కృష్ణమూర్తి, ముంతాజ్ అలీ, వేణుగోపాల్, యాకూబ్ , వరలక్ష్మి, కృష్ణమోహన్, జలీల్, ఉష్మశ్రీ, అద్యాపకేతర సిబ్బంది బుల్లారావు, రమేష్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహ దినం జయప్రదం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ని రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరుతూ టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుమ్మడి సమ్మయ్య పిలుపునిచ్చారు. గురువారం ఇల్లెందు బాలికల (ఓల్డ్) పాఠశాలలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 1982లో సుప్రీంకోర్టు తీర్పులను గౌరవిస్తూ పెన్షన్ హక్కు, బిక్ష కాదని అనే దానిని గమనించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు సెప్టెంబర్ 2004 నుంచి అమలు చేస్తున్న విధానాన్ని రద్దు చేయాలని ఐదేళ్ల పూర్తి చేసిన ఎమ్మెల్యే, ఎంపీల మాదిరిగానే తమకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.భాగ్యారావు, మండల ప్రధాన కార్యదర్శి ఇమ్మానియేల్, మండల కార్యదర్శి ఈశ్వర్, ఉపాధ్యాయులు సుజాత, రమాదేవి, ఇందిర, వసంత, నవీన, సుజాత, కుసుమ, నాగేశ్వరరావు, ప్రతాప్‌సింగ్‌లు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు జనరల్ మజ్దూర్లుగా ఉత్తర్వులు అందజేత

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



సింగరేణి ఇల్లెందు ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు జనరల్ మజ్దూర్లుగా ఉత్తర్వులను గురువారం జీఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం.పాలేమురాజు అందజేశారు. జీఎం కార్యాలయంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న బదిలీ వర్కర్లు 240 మస్టర్లు పూర్తి చేసిన వారికి జనరల్ మజ్దూర్లుగా ఉత్తర్వులు అందజేశామన్నారు. ఉత్తర్వులు అందుకున్న వారు తమకు కేటాయించిన పనులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి వంజాల శ్రీనివాసు, ఏజీఎం (ఐఈ) ఎం.గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.




## నేడు ఇల్లెందులో ఆసరా పింఛన్లు పంపిణీ

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆసరా పింఛన్ల పథకం లబ్దిదారులకు శుక్రవారం ఇల్లెందు పట్టణంలోని సింగరేణి పాఠశాల క్రీడా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. ఇల్లెందు మండలానికి సంబంధించి ఉదయం 10 గంటలకు పంపిణీ చేస్తారని ఇల్లెందు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి తెలపగా, మధ్యాహ్నం 3 గంటలకు అదే చోట ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని లబ్దిదారులకు ఆసరా పింఛన్ గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తారని మున్సిపల్ కమిషనర్ అంకుషావలి తెలిపారు. పంపిణీ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, జెడ్పీటీసీ వాంకుడోత్ ఉమాదేవితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని వారు తెలిపారు.

## తేనేటి విందులో పాల్గొన్న విప్ కాంతారావు



**ఇల్లెందు, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. రేగా పినపాక నియోజకవర్గం గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో పర్యటించేందుకు వెళ్తూ మార్గ మధ్య ఇల్లెందులో ఆగారు. ఆయనకు టీఆర్ఎస్ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సీఐ రాజు, నాయకులు పులిగండ్ల మాధవరావు, కొక్కు నాగేశ్వరరావు, పరుచూరి వెంకటేశ్వరరావు, మెరుగు కార్తీక్, గిన్నారపు రాజేష్, గిన్నారపు మహేందర్, మనోహార్ తివారి, ఎల్.కృష్ణ, బావుసింగ్, మేకల శ్యామ్‌సుందర్, పడితల నవీన్, రమేష్ గౌడ్, రవి, మునిగంటి శివ, పూర్ణచారి, శ్రావణ్, రామకృష్ణలు పాల్గొన్నారు.

## బిటెక్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాకు చెందిన అధికారులు, ఉద్యోగుల పిల్లలకు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథనిలో బిటెక్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ఏరియా జీఎం ఎం.పాలేమురాజు గురువారం తెలిపారు. కళాశాలలో అధికారుల పిల్లలకు 18, ఉద్యోగులకు పిల్లలకు 18 సీట్లు వివిధ విభాగాల్లో కేటాయించారని తెలిపారు. మైనింగ్ ఇంజనీరింగ్‌లో 3,3, సివిల్ ఇంజనీరింగ్‌లో 3,3, మెకానికల్ ఇంజనీరింగ్‌లో 3,3, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్‌లో 3,3, కంప్యూటర్ సైన్సులో 3,3, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో 3,3 సీట్లు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 2022-23 ఎంసెట్ ఉత్తీర్ణులై ఉండాలి. దరఖాస్తులో హాల్ టికెట్ నెంబర్, ర్యాంక్ స్పష్టంగా నమోదు చేసుకోవాలి. దరఖాస్తులో ఎంసెట్ మెరిట్ జిరాక్స్ సమర్పించాలి, కుల, స్థానికం, లోకల్, నాన్‌లోకల్ ధృవీకరణ పత్రం సమర్పించాలి. కౌన్సిలింగ్ సమయంలో ఉద్యోగి యొక్క ఐడి కార్డును సమర్పించాలి, కౌన్సిలింగ్‌లో ఎంపికైన అభ్యర్థులు ప్రవేశ రుసుం చెల్లించాలి. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను సెప్టెంబర్ నెల 10వ తేదీ లోపు అందజేయాలని జీఎం కోరారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**టేకులపల్లి, సెప్టెంబర్1 (ప్రభాతవార్త):** మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికుల మండల కమిటీ ఆధ్వర్యంలో శాసనసభ్యురాలుకు బానోత్ హరిప్రియాకు వినిపత్రం అందచేశారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పెన్షన్ ప్రభుత్వ బిక్ష కాదు.... మా ప్రాధమిక హక్కు



భూపాలపల్లి, సెప్టెంబర్01, ప్రభాతవార్త

పెన్షన్ ప్రభుత్వం ఇచ్చే బిక్ష ఎంత మాత్రం కాదని అది మా ప్రాధమిక హక్కు అని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు రేగూరి సుభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులందరికి 2004 సెప్టెంబర్ ఒకటో తేదిన అమలులోకి వచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంనకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ విద్రోహ దినంను జరపాలని, ఇందులో భాగంగా గురువారం ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భోజన విరామ సమయంలో జిల్లా వ్యాప్తంగా జిల్లాలోని 11 మండలాల్లో మండల రెవిన్యూ అధికారులకు, జిల్లా కేంద్రంలో సంయుక్త కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగి హక్కు అనే విషయంను గుర్తించాలని, పాత పెన్షన్ విధానంను పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. 30 ఏళ్ల పాటు ఉద్యోగం చేసి 61 ఏళ్లకు ఉద్యోగ విరమణ చేసిన క్రమంతో గ్యారంటీతో కూడిన పెన్షన్ అందక పోవటం శోచనీయమన్నారు. మరణించిన ఉపాధ్యాయ కుటుంబాల పోషణ వారి డిపెండెంట్‌లకు గుదిబండగా మారిందని, దీనికి ఏకైక పరిష్కారం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంను రద్దు చేసి తక్షణమే పాత విధానంను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కుసుమ కృష్ణమోహన్, పులుమాటి రమేష్, చోల్లేటి శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ కార్మికులకు సన్మానం



భూపాలపల్లి, సెప్టెంబర్01, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కెటికె ఓసీపీ 02లో ఉద్యోగ విరమణ చేసిన కంప సమ్మయ్య, అంకూస్‌లను సింగరేణి యాజమాన్యం ఘనంగా సన్మానించింది. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ దంపతులను గని మేనేజర్ బిక్షమయ్య, సేఫ్టీ ఆఫీసర్ నజీర్, వేల్ఫేర్ ఆఫీసర్ ప్రశాంత్, యూనియన్ నాయకులు శాలువా కప్పి సన్మానం చేశారు. అదే విధంగా భూపాలపల్లి ఏరియాలోని కెటికె 5వ గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేసిన కార్మిక కుటుంబాలను ఏఐటియుసి ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి ఆద్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ ఆసీఫ్‌పాష, పంతంగి రామన్న, పి నారాయణమూర్తి, బోగ రమేష్, నవీన్‌కుమార్, మల్లిఖార్జునరావు, రాయగట్టు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు ఎమ్మెల్యే భరోసా



భూపాలపల్లి, సెప్టెంబర్01, ప్రభాతవార్త

ఒపెన్‌కాస్టు గని ఏర్పాటు కోసం భూములను ఇచ్చిన నిర్వాసితులకు త్వరలో నష్టపరిహారం ఇప్పించుటకు చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి హామీ ఇచ్చారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని ఫక్కీర్‌గడ్డకు చెందిన నిరుపేదలైన నిర్వాసితులు తమ భూములను సింగరేణి సంస్థకు గత కొన్నేళ్ల క్రితం ఇవ్వగా నష్టపరిహారం చెల్లింపు విషయంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. ఈ విషయంలో ఆర్థికంగా నష్టపోతున్నామని,ఉన్న భూములను సైతం సింగరేణికి ఇవ్వగా నేటి వరకు అందుకు సంబందించిన పరిహారం చెల్లించనందున ఇబ్బందులు పడుతున్నట్లు ఎంఎల్ఎ దృష్టికి తీసుకుపోయారు. దీంతో స్పందించిన ఎంఎల్ఎ నష్టపరిహారంతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని త్వరలో ఇప్పించుటకు సింగరేణి అధికారులను ఆదేశాలిస్తామని వెల్లడించారు. ఎంఎల్ఎను కలసిన వారిలో కౌన్సిలర్‌లు ఆకుదారి మమత, ధార పూలమ్మ, కోల రాజమల్లు, ఆముదాల రాంచందర్, భీమనపల్లి మహేందర్, ఇస్లావత్ తిరుపతినాయక్, సెగ్గెం శంకర్, బుర్ర కుమారస్వామి, బుర్ర రమేష్, రాజారాం, చిదురాల మల్లయ్య, దొంగల అయిలయ్య ఉన్నారు.

# దళితులపై దాడుల విషయంలో మోది స్పందించాలి



భూపాలపల్లి, సెప్టెంబర్01, ప్రభాతవార్త

గుజరాత్ రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడుల విషయంలో నరేంద్రమోడీ స్పందించాలని సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుగులోత్ సంతోష్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల గడుస్తున్నా అస్పృశ్యత, సామాజిక అసమానతలు ఇంకా సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయని అన్నారు. నేటి ఆధునిక సమాజంలో దళిత మహిళను ఆలయంలోకి రానీయకుండా అగ్ర వర్ణానికి చెందిన ఓ మహిళ అడ్డుకోవటం అందుకు ప్రశ్నించినందుకు సామాజిక బహిష్కరణ చేయటం బాదాకరమన్నారు. బిజెపి చేస్తున్న విభజన రాజకీయాల విషయంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

మొగుళ్లపల్లి, సెప్టెంబర్01, ప్రభాతవార్త

మొగుళ్లపల్లి మండల కేంద్రంలో గురువారం ఉపాధ్యాయులు సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు పి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులందరికి 2004 సెప్టెంబర్ ఒకటో తేదిన అమలులోకి వచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంనకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ విద్రోహ దినంను జరపాలని, ఇందులో భాగంగా గురువారం ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భోజన విరామ సమయంలో జిల్లా వ్యాప్తంగా జిల్లాలోని 11 మండలాల్లో మండల రెవిన్యూ అధికారులకు, జిల్లా కేంద్రంలో సంయుక్త కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగి హక్కు అనే విషయంను గుర్తించాలని, పాత పెన్షన్ విధానంను పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. 30 ఏళ్ల పాటు ఉద్యోగం చేసి



61 ఏళ్లకు ఉద్యోగ విరమణ చేసిన క్రమంతో గ్యారంటీతో కూడిన పెన్షన్ అందక పోవటం శోచనీయమన్నారు. మరణించిన ఉపాధ్యాయ కుటుంబాల పోషణ వారి డిపెండెంట్‌లకు గుదిబండగా మారిందని, దీనికి ఏకైక పరిష్కారం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంను రద్దు చేసి తక్షణమే పాత విధానంను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమారస్వామి, రవీందర్, శ్రీలత, సుధాకర్ పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



చిట్యాల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ, పాత పెన్షన్ విధానాన్ని డిమాండ్ చేస్తూ పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తాసీల్దార్ శ్రీనివాస్‌కి వినతి పత్రాన్ని సమర్పించారు. పెన్షన్ విద్రోహ దినంగా నిరసన వ్యక్తం చేస్తూ, రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించినట్లు మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పంచిక భగవాన్ రెడ్డి, బండి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమంతు, సీనియర్ నాయకులు చిరంజీవీలు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయులు ఎదుర్కోంటున్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు మామిడి విజయ్ సాగర్, శ్రీకాంత్, సత్యనారాయణ, రాకేష్, కుమారస్వామి, రఘుపతి, బుజేంద్ర చారి, ప్రవీణ్, ఖంరోద్దీన్, చిరంజీవి, రహీం పాషా, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ విలేకరిని పరామర్శించిన వైఎస్సార్సీపీ నేత

చిట్యాల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ విలేకరి కటుకూరి మొగిలిని వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ శుక్రవారం పరామర్శించారు. గత కొంత కాలం క్రితం విలేకరి మొగిలికి కాటు శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న అప్పం కిషన్ జర్నలిస్ట్ మొగిలిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



# రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా ఎన్నికైన సుగుణ



భూపాలపల్లి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన కొరిమి సుగుణ ఎన్నికయ్యారు. ఆగస్టు 28 నుండి 30 వరకు హన్మకొండలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు జాతీయ కార్యదర్శి అనిరాజా ముఖ్య అతిధిగా హాజరు కాగా ఈ మహాసభలో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన కొరిమి సుగుణ, ఏరువాక రమాదేవి ఎన్నికయ్యారు.

# నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

పాత ఫెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, కొత్త ఫెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పిఆర్‌టియూ ఆద్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై భోజన విరామ సమయంలో తహశీల్దారన కార్యాలయం ముందు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహశీల్దార్ సుమన్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా పిఆర్‌టియూ మండల అధ్యక్షుడు పి.నాగరాజు మాట్లాడుతూ.. సిపిఎస్ ఫెన్షన్ విధానం వల్ల ఉపాధ్యాయులకు తీరని నష్టం కలుగుతుందని తక్షణమే పాత ఫెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్, సదానందం, ఉపాధ్యాయులు కుమారస్వామి, రవీందర్, శ్రీలత, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులను అవలంభించి అధిక ధిగుబడి సాధించాలి

*గార్ల, సెప్టెంబర్1 ప్రభాతవార్త:*

ప్రత్తిపంటలో మేలైన యాజమాన్య పద్ధతులను అవలంభించి అధికపంట దిగుబడి సాధించాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. గురువారం మండల పరిధి రాంపురం గ్రామంలో ప్రత్తిపంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పలుసూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పూతదశలో రాలకుండా సూక్ష్మపోషకాలు మల్టికేను లీటర్ నీటికి 10గ్రా. పిచకారి చేయాలని, తామరపురుగు, పచ్చదోమ నివారణకు థయోమిథాక్సామ్ 0.5గ్రా, లేదా ఫిప్రోనిల్ 2మి.లీ లీటర్ నీటికి, 5మి.లీ వేపనూనేతో కలిపి పిచకారి చేయాలని సూచించారు. ఆకుమచ్చ తెగులు కనిపిస్తే 3గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్, 0.2గ్రా. ప్లాంటోమైసిన్ కలిపి పిచకారి చేయాలని, సలహాలు, సూచనలకు మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో విస్తరణ అధికారి ప్రశాంత్, రైతులు, తదితరులున్నారు.



## అడవులతోనే ప్రకృతి సమతుల్యత సాధ్యం

*గార్ల, సెప్టెంబర్1 ప్రభాతవార్త:*

చెట్లు మానవ మనుగడకు దోహదం చేయడమే కాక ప్రకృతి సమతుల్యతను సాధ్యం చేస్తుందని ఎంపిడిఓ రవీందర్, సర్పంచ్ వట్టం జానకీరాణి అన్నారు. భద్రాచలం ఐటిసి ఎంఎస్‌కె సహకారంతో ఎఫర్ట్ సంస్థ ఆద్వర్యంలో గురువారం మండల పరిధి ముల్కనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటేకార్యక్రమంలో వారు ముఖ్య అధిదులుగా పాల్గొని మొక్కలు నాటారు. ఈసందర్బంగా వాతావరణంలో కాలుష్యం శాతం రోజురోజుకు పెరిగిపోతుందని ప్రతిఒక్కరు మొక్కలు పెంచడంతో కాలుష్యం తగ్గి స్వచ్ఛమైన గాలిని తీసుకోవడం జరుగుతుందన్నారు. జీవవైవిద్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు పెంచడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, అందులో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని, భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించడంలో కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సయ్యద్ సలీం, ఏపిఓ సజన్‌స్వరూప్, ఎఫర్ట్ సంస్థ సిబ్బంది రమేష్, నాగెల్లి దాసు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. వెంకట్రావ్, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, గ్రామపెద్దలు జాస్తి నాగేంద్రరావు, తదితరులున్నారు.



## పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

*గార్ల, సెప్టెంబర్1 ప్రభాతవార్త:*

ప్రభుత్వం అనుసరిస్తున్న సిపిఎస్ విధానం వలన ఉదో ్యగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలుగుతుందని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టిఎస్‌యుటిఎఫ్, పిఆర్‌టియు మండలశాఖ ఆద్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్1 నుండి సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తున్న సందర్బంగా విద్రోహధినంగా ప్రకటిస్తు సంఘాల రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హజరై, పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వానికి విన్నవించాలని తహశీల్దార్ రాముకు, యుటిఎఫ్ ఆద్వర్యంలో పెద్దకిష్టాపురం గ్రామంలో గాంధిజీ విగ్రహానికి వినతి సమర్పించారు. ఈసందర్బంగా వారు వేర్వేరు కార్యక్రమాల్లో మాట్లాడుతు పెన్షన్ ఉద్యోగ, ఉపాద్యాయుల హక్కు అని అదిబిక్ష కాదని సుప్రీంకోర్టు విన్నవించిందని అన్నారు. ఐదు యేండ్లు పాలించిన రాజకీయ నాయకులు జీవితాంతం పెన్షన్‌పొందుతున్నప్పుడు 30నుండి 40యేండ్లు ఉద్యోగ విధులను నిర్వర్తిస్తు పెన్షన్ పొందకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సంఘాల నాయకులు, ఉపాద్యాయులు మాళోత్ శివ, మాచర్ల సుందర్‌కుమార్, చింతనిప్పు రమేష్, రాంప్రసాద్, బి.శ్రీను, అబ్దుల్లా, సారంగపాణి, శ్రీను, తీవుర్య, నాగేశ్వరావు, వేణు, రేణుక, శ్రీను, పద్మావతి, సంపత్‌కుమార్, చార్యులు, రమణ, భాస్కర్, మంజుల, వెంకటరెడ్డి, తదితరులున్నారు.



## నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందిగా ఏర్పాటు చేయాలి

*గార్ల, సెప్టెంబర్1 ప్రభాతవార్త:*

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరిరోజు స్థానిక పాఖాలయేటిలో నిర్వహించే వినాయక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమానికి సంబందిత ఏర్పాట్లు పకడ్బందిగా నిర్వహించాలని ఆర్‌డిఓ కొమరయ్య అధికారులను ఆదేశించారు. స్థానిక పాఖాల యేటి ఒడ్డున ప్రతి యేటా నిర్వహించే వినాయక నిమజ్జన స్థలాన్ని సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, మండల అధికారులతో కలసి పరిశీలించి పలు సలహ, సూచనలు చేశారు. మండల పరిధిలోని పలుగ్రామాల నుండి గణపతి విగ్రహాలు నిమజ్జనానికి తీసుకరావడం జరుగుతుందని, ట్రాఫిక్ నిబందనలకు పోలీస్‌బందోబస్తు, ఘాట్‌వద్ద, వీధులలో లైట్లు ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, తహశీల్దార్ రాము, ఎస్సై బాణోత్ వెంకన్న, ఎంపిడిఓ రవీందర్, డిప్యూటి తహశీల్దార్ వీరన్న, తదితరులున్నారు.



## పంచాయితీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

*గార్ల, సెప్టెంబర్1 ప్రభాతవార్త:*

గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న కార్మికులకు పనికితగ్గ వేతనం చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ్ల అప్పిరెడ్డి కోరారు. సిఐటియు రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా గురువారం ఇల్లందు పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతిపత్రం అందించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు జీఓ51ని సవరించి మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు 10లక్షల ఎక్సిగ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. 8గంటల పనివిధానాన్ని అమలు చేయాలని, తదితర కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్మికులు దయాకర్, నరేష్, సతత్యనారాయణ, ప్రేమ్‌కుమార్, బాలకృష్ణ, శ్రీను, శేఖర్, తదితరులున్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పెన్షన్ కార్డులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

*మహబూబాబాద్‌రూరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

మండలంలోని మల్యాల గ్రామంలో గురువారం ఎమ్మెల్యే శంకర్‌నాయక్ నూతన పెన్షన్ మంజూరు పత్రాలు, గుర్తింపు కార్డులను లబ్ధిదారులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆసరా పెన్షన్లు అందజేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మౌనిక, జెడ్పీటీసి ప్రియాంక, పిఎసిఎస్ చైర్మన్ రంజిత్, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, టిఆర్ఎస్‌పార్టీ పాల్గొన్నారు.



## మహిళల ఆర్థిక స్వావలంబనకు శిక్షణల తోడ్పాటు

*మహబూబాబాద్‌రూరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

మహిళల ఆర్థిక స్వావలంబనకు ఉచిత ఉపాధి శిక్షణలు ఎంతగానో తోడ్పడుతాయని జిల్లా సంక్షేమ అధికారి నర్మద, ఎఫ్ఎంఎం సిఇఓ రోజమేరి అన్నారు. మగ్గం నేతలో ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభం సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న మగ్గం శిక్షణను 45 రోజుల పాటు ఇవ్వడం జరుగుతుందని, ఎంపికైన మహిళలు క్రమం తప్పకుండా శిబిరానికి హాజరై సద్వినియోపరచుకోవాలన్నారు. శిక్షణకు అవసరమైన సామాగ్రిని పూర్తిగా ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు కూడా ఇస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎర్ర శ్రీకాంత్, లోకేష్, డాక్టర్ అశోక్, డేవిడ్, శ్రావణి, వీరన్న, వెంకటేష్, అరుణ తదితరులు పాల్గొన్నారు.




## దోస్త్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

*గార్ల, సెప్టెంబర్1 ప్రభాతవార్త:*

స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఈవిద్యాసంవత్సరానికి గాను మూడవ దశ దోస్త్ ఆన్‌లైన్ పక్రీయ సెప్టెంబర్12 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రవేశం పొందవచ్చని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆరెం నరసమ్మ ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఆధార్ నెంబర్‌తో లింక్ ఉన్న ఫోన్, పాస్‌పోర్ట్ ఫోటో, ఆధార్‌కార్డు, 10వ తరగతి, ఇంటర్ మెమొ, కుల, ఆదాయ దృవీకరణ పత్రాల ద్వారా ప్రవేశానికి 400రూ.లు చెల్లించి ఆన్‌లైన్ సెంటర్‌లో గాని డిగ్రీ కళాశాలలో గాని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. స్థానిక డిగ్రీకళాశాలలో బిఏ హెచ్ఈపి తె.మీ, ఇ.మీ, బికాం సిఏ ఇ.మీ, కోర్సులలో బోధించడానికి అనుభవం, నైపుణ్యం గల అద్యాపకులు పనిచేస్తున్నట్లు, అంతేకాకుండా అధునాతనమైన విశాలమైన డిజిటల్ తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం అందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమే కోరారు.

## గంగిరెద్దుల వాళ్లకు కోడెఆవును అందించిన సర్పంచ్ సారంగపాణి



స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

చాగల్లు గ్రామంలో జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, సర్పంచ్ పోగుల సారంగపాణి మేనత్త పోగుల రాధమ్మ, సర్పంచ్ తమ్ముడు పోగుల కనయ్య జ్ఞాపకార్థంగా గంగిరెద్దుల వాళ్లకు 25వేల రూపాయల విలువగల కోడె ఆవును గురువారం అందచేశారు. ఈవిధంగా గ్రామంలో చనిపోయిన మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారిని ఓదారుస్తూ తనకు తోచని విధంగా కొంత ఆర్థికసాయం చేస్తూ సర్పంచ్‌సారంగపాణి మానవత్వాన్ని చాటుతున్నారు. కార్యక్రమంలో శైలజ, రాజేష్, పద్మ, కార్తిక్, రమ్య, సుధాకర్, జయ, కరుణాకర్, రాకేష్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రీజనల్ కో ఆర్డినేటర్‌గా రాంసింగ్ సార్‌ను కొనసాగించాలి



నర్సంపేట, సెపెంబర్ 01, ప్రభాతవార్త

మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల కళాశాలలో రీజనల్ కో ఆర్డినేటర్‌గా రాంసింగ్‌సార్‌ను కొనసాగించాలని ఎబీఎస్‌ఎఫ్,ఎస్‌ఎఫ్ఐ సంఘాల మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే రీజనల్ కో ఆర్డినేటర్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం బొట్ల నరేష్ బోచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల రీజనల్ కో ఆర్డినేటర్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో నిరంతరం పర్యవేక్షణ మరియు విద్యార్థుల యొక్క యోగక్షేమాలు చూసుకున్న ఉమ్మడి జిల్లా మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల కళాశాల రీజనల్ కోఆర్డినేటర్ రాంసింగ్ సార్‌ను కొనసాగించాలని కార్యాలయం మందు ధర్నా అనంతరం సీనియర్ అసిస్టెంట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల కళాశాల కార్యదర్శి మల్లయ్య బట్టు కు వినతి పత్ర ం అందజేశారు.కావున తక్షణమే స్పందించి ఎమ్‌జెపి ఆర్‌సివోగా రాంసింగ్ కొనసాగించాల్సిందిగా ఐక్య విద్యార్థి సంఘాల మరియు తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, వినయ్, ప్రశాంత్, మహేష్, రాజు, వినయ్, సంపత్, రమేష్, ఆనంద్, శేఖర్, అజిత్, రవీందర్ పాల్గొన్నారు.

## వీఆర్ఏల హామీలను వెంటనే అమలు చేయాలి

నర్సంపేట, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

నర్సంపేట మండల కేంద్రంలో వీఆర్ఏలు గత 39 రోజులుగా ,రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు ఇచ్చిన హామిలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏలు సమ్మె చేయడం జరుగుతుంది.ఈ సమ్మెకు మద్దతుగా సంఘీభావం తెలియజేస్తూ ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం హాజరై మాట్లాడుతూ రాష్ట్ర కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు బేసిక్ పే స్కేల్ జీవోను అమలు చేస్తాననీ అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పిస్తానని,55 సంవత్సరములు పై బడిన వీఆర్ఏలకు వారి వారసులకు ఉద్యోగాలు ఇస్తామని హామి ఇచ్చారు.ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.వీఆర్ఏలు తమ హక్కులు సాధించుకునే వరకు తీసుకువెళ్లాలని,వారికి అండగా ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గం ఉంటుందని వారి పోరాటంలో భాగస్వామ్యం అవుతామని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం నాయకులు మరియు ప్రజా సంఘాల నాయకులు కామ్రేడ్ ఈర్ల పైడి తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మరియు జిల్లా నాయకులు కామ్రేడ్ ఈరేల్లి రామచందర్ పాల్గొన్నారు.

## మట్టివినాయక ప్రతిమల పంపిణీ



జనగామ, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

వినాయక చవితినిపురస్కరించుకుని బుధవారం సర్వోన్నత భారతీయ సంవిధాన్ అధ్యక్షులు డాక్టర్ మోహనకృష్ణ భార్గవ మట్టివినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ మట్టివినాయకుడిని పూజించడం సనాతన సాంప్రదాయంలో భాగమని అంతేకాకుండా అందులో ప్రకృతికి సంబంధించిన శాస్త్రీయకోణం కూడా దాగి ఉందన్నారు. తద్వారా పర్యావరణాన్ని కాపాడుకుంటూ భారతీయ కులవృత్తులను కాపాడిన వారమవుతామన్నారు. మన పూర్వ సాంప్రదాయాలను, కులవృత్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందనితెలిపారు. అందులో భాగంగానే గత ఏడు సంవత్సరాలుగా మట్టివినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నటు ్ల తెలిపారు. ఈ సంవత్సరం అభయాంజనేయస్వామి దేవాలయంలో, సంజయ్‌నగర్ కాలనీలో మట్టివినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

## సీపీఎస్ పెన్షన్‌తో ఉద్యోగులకు తీరని నష్టం

### పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

సీపీఎస్ పెన్షన్ విధాన మూలంగా ఉద్యోగులందరికి నష్టం వాటిల్లే ప్రమాధం ఉందని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పిఆర్‌టియు రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు సిపియస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ గురువారం ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, నిరుద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సిపిఎస్ పెన్షన్ వల్ల ఉద్యోగులు పదవీ విరమణ పొందితే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లేదన్నారు. ప్రభుత్వం ఫ్యామిలీ పెన్షన్ విధానం కల్పిస్తామని చెప్పడం సతోషమే అయినప్పటికి పాత పెన్షన్ విధానం ఎంతో మంచిదన్నారు. ఇందుకోసం ప్రభుత్వం చర్యలు తీసుకొని ఉద్యోగులందరికి న్యాయం చేయాలన్నారు. ఇప్పటికే దేశంలో ఉన్నటువంటి రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు సీపియస్‌ను రద్దు చేశాయన్నారు. అనంతరం రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బన్సీలాల్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు పూజరి సురేందర్‌గౌడ్, రాష్ట్ర జిల్లా బాధ్యులు పోలెపెల్లి రవి, ఫ్లోరెన్స్, రజిని మహేందర్, ఇంద్రసేనారెడ్డి, మల్లయ్య తదితరులు ఉన్నారు.

### డిటిఎఫ్ ఆధ్వర్యంలో....

కాగా పాత పెన్షన్ విధాన్ని కొనసాగించి ఉద్యోగులకు న్యాయం చేయాలని డీటీఎఫ్ మండల కమిటి అధ్యక్షుడు ఆంగోతు భద్రయ్య అన్నారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కప్పల కొమురయ్య, యాకయ్య, రవి, వెంకటయ్య, ఉమాశంకర్, కట్టస్వామి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు బలైన గేదె

భూపాలపల్లి, సెప్టెంబర్01, ప్రభాతవార్త



భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో చుక్క శ్రీనివాస్‌కు చెందిన పాలిచ్చే గేదె విద్యుత్ షాక్‌కు గురై మరణించింది. గడ్డి తినేందుకు వెళ్లిన గేదె విద్యుత్ వైరుకు తగిలి బలైంది. ప్రతి రోజు పాలిచ్చే గేదె బలికావటంతో నష్టపోయినట్లు చుక్క శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం స్పందించి తగు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మామునూర్,సెప్టెంబర్01,ప్రభాతవార్త



ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తరలిస్తున్న 11 ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ కృష ్ణవేణి గురువారం తెలిపారు. మామునూర్‌లో పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 11 ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్ తరలించి అట్టి యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.అనుమతులు లేకుండా ఇసుక రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స ఉన్నారు.

# తొర్రూరు వార్త

## పార్టీ బలోపేతానికి భారత్‌జోడో యాత్ర : బెల్లయ్యనాయక్

నెల్లికుదురు, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త



కుల,మత విద్వేషాలతో చీలిపోతున్న భారత దేశాన్ని ఏకం చేస్తూ,ప్రజల్లో కాంగ్రేస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కాంగ్రేస్ పార్టీ యువనేత రాహుల్‌గాంధీ చేస్తున్న ప్రయత్నంలో బాగమే భారత్‌జోడో యాత్రని అఖిల భారత కాంగ్రేస్ పార్టీ ఆదివాసి వైస్ చైర్మెన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ అన్నారు.గురువారం ఈ మేరకు విలేకరులతో మాట్లాడుతూ...భారత్ జూడో యాత్ర కార్యక్రమంతో సెప్టెంబర్ 7నుండి రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 150రోజుల పాటు 3,570 కిలోమీటర్లు 150 మందితో పాదయా త్రను చేయనున్నారన్నారు. ఈ పాదయాత్రకు తనకు ఎంపిక చేసిన 150మందిలో మానుకోట జిల్లా బిడ్డగా తనకు అవకాశం కల్పించినందుకు కాంగ్రేస్ అధినేత్రి సోనియా గాంధీ,రాహుల్‌గాంధీ,కెసి వేణుగోపాల్‌రెడ్డి, కొప్పుల రాజు, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, మధుయాస్కీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రాహుల్‌గాంధీ రెండు దశాబ్దాల రాజకీయ జీవితంలో చేయబోతున్న భారత్ జోడోయాత్ర కాంగ్రేస్ పార్టీకి అతిపెద్ద ప్రచారమే కాకుండా,ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ చేపట్టబోతున్న ఈ కార్యక్రమంగా నిలువనుందన్నారు.

## ప్రతీ ఉద్యోగి జీవితంలో బదిలీ తప్పదు

### విద్యుత్‌శాఖ డీఈఈ సదానందం

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

ప్రతీ ఉద్యోగి జీవితంలో బదిలీ తప్పదని విద్యుత్‌శాఖ డీఈఈ సదానందం అన్నారు. డివిజన్‌కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో ఘన్‌పూర్ డివిజన్ పరిధిలోని విద్యుత్‌శాఖలో విధులు నిర్వహిస్తున్న ఏడీఏ పాపిరెడ్డి, ఏఈ రమేష్‌లు బదిలీకావడంతో ఐఎన్‌టీయుసీ 327అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీలం ఐలేష్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి డీఈఈ సదానందం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా పలువురు ఉద్యోగులు పాపిరెడ్డి,రమేష్‌ల సేవలను కొనియాడారు. అనంతరం డీఈఈ సదానందం మాట్లాడుతూ ఏడీఏ, ఏఈలు విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించి మంచిపేరు తెచ్చుకున్నారని, ప్రతీ ఉద్యోగి విధులలో భాగంగా ఎక్కడికి వెళ్లినా అక్కడి ప్రజలతో మమేకమై వారితో సత్సంబంధాలు ఏర్పర్చుకోవాలన్నారు.

వారుచెప్పే విద్యుత్‌సమస్యలను సహనంతో విని సావధానంగా వారి సమస్యలు తీర్చుతు మంచి సేవలు అందిస్తు ప్రజల మన్ననలు పొందాలన్నారు. అప్పుడే మనం చేసేపనికి సరియైన గుర్తింపు వస్తుందన్నారు. అనంతరం ఏడీఏ పాపిరెడ్డి, ఏఈ రమేష్‌లతోపాటు జఫర్‌గడ్ నుంచి బదిలీపై వచ్చిన ఏఏఈ పులిచంద్రమోహన్‌ను డీఈఈతో పాటు విద్యుత్ సిబ్బంది శాలువలతో సన్మానించి జ్ఞాపికలను అందచేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ డివిజన్ అధ్యక్షుడు పెద్దిరాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, వై.రాజేందర్, సబ్‌డివిజన్ అధ్యక్షుడు వి.శ్రీధర్, కోశాధికారి గబ్బెట సుధాకర్, రాజవరం సబ్ ఇంజనీర్ సాధనరెడ్డి, విద్యుత్‌సిబ్బంది పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఆశీస్సులు ఇవ్వండి:కందాళ

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

ప్రజా సంక్షేమమే రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని పాలేరు శాసనభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండదండలతో ఆశీస్సులు ఇవ్వాలని ఆయన చెప్పారు. గురువారం నేలకొండపల్లి మండలంలోని వివిద గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. పైనంపల్లి, రాజారామ్‌పేట, చెరువుమాధారం, అజయ్‌తండా, భైరవునిపల్లి, తిరుమలాపురం తండా, కొత్తకొత్తూరు, నేలకొండపల్లి, గువ్వలగూడెం, ఆచార్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, కొరట్లగూడెం, అమ్మగూడెం, రాజేశ్వరపురం గ్రామాలలో నిరుపేద లబ్దిదారులకు మంజూరైన ఆసరా పెన్షన్‌ల ధృవపత్రాలు, గుర్తింపుకార్డులను ఆయన అందచేసారు. అలాగే, పైనంపల్లి గ్రామం నందు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూపర్‌మార్కెట్‌ను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ప్రారంభించారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులకు నోట్‌బుక్స్‌ను ఆయన పంపిణీ చేసారు. పైనంపల్లి గ్రామంలో సిసిరోడ్ల నిర్మాణంకు





ఆయన శంఖుస్దాపన చేసారు. నేలకొండపల్లి గ్రామంలోని రైతు వేదిక నందు కందాళ ఉపేందరరెడ్డి లబ్దిదారులకు పెన్షన్‌ల ధృవపత్రాలను అందచేస్తున్న సందర్భంగా కాంగ్రేస్ పార్టీ ప్రజాప్రతినిధులను పట్టించుకోవడం లేదని నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, డిసిఎంస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతుబంధు సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, వివిద గ్రామాల సర్పంచ్‌లు కోంద్రు విజయలక్ష్మీ, కుండా ధనలక్ష్మీ, భాణోత్ పార్వతి, తిరుమలాపు రంతండా సర్పంచ్ భూక్య సీతమ్మ, వల్లాల రాధాకృష్ణ, రాయపూడి నవీన్, రేగూరి శ్రావణ్‌కుమార్, గండు సతీష్, చెరువుమాధారం, కొరట్లగూడెం, నేలకొండపల్లి, ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్‌లు కనమర్లపూడి పుష్పలత, రేగూరి వాసవి, శీలం వెంకటలక్ష్మీ, మేళ్ళచెరువు అరుణ, నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, ఎంపివో శివ, మండల పశువైద్యాధికారి డాక్టర్ టి. సంజయరెడ్డి, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, ఎండి.వాజిద్, కుండా శ్రీనివాసరావు, అనగాని నర్సింహారావు, భూక్య వెంకటేశ్వరరావు, వెన్నబోయిన శ్రీను, నంబూరి సత్యనారాయణ, భాణోత్ శంకర్, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కొండా కనకప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు

*తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పలు గ్రామాల్లో వాడ వాడల అలంకరించిన మండపాలలో గణనాథుడు కొలువుదీరాడు. గణనాథుడికి ఎంతో భక్తి శ్రద్దలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిండిప్రోలు తిరుమలాయపాలెం, కొక్కిరేణి, ఎర్రగడ్డ ,తాళ్ళచెరువు, బీరోలు , కాకరవాయి, బచ్చోడు,జూపేడ, సుబ్లేడు, హైదర్‌సాయిపేట, జల్లేపల్లి, పాతరపాడు,వేదుల చెరువు గ్రామాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు ఎంతో ఘనంగా మండపాలను అలంకరించారు. కొక్కిరేణి గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు



భాగంగా వరసిద్ది వినాయకున్ని దర్శించుకున్న ఎంపీపీ బోడ మంగీలాల్, మండల రైతుబంధు కన్వీనర్ చావ శివరామకృష్ణలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ మండల ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో పాడిపంటలతో సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వినాయకునివేడుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు స్దానిక సర్పంచ్ గంట నిర్మలకృష్ణ, ఎంపీటీసీ అంబేద్కర్, ఉప సర్పంచ్ సిరి గద్దె ఉపేందర్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దీన్, గ్రామ శాఖ అద్యక్షులు కర్నాటి రాజేంద్రప్రసాద్, గ్రామ రైతు సంఘం అద్యక్షుడు గుగ్గిళ్ళ అశోక్, గద్దల వెంకటేశ్వర్లు, చావా సాంబయ్య, కర్నాటి శ్రీను, మైదం నాగేశ్వరరావు, దొడ్డి చలం, బొండ నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు గీత బంధు అమలు చేయాలి



*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*

గీత కార్మికులు వృత్తినే నమ్ముకొని తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది జీవిస్తున్నారని వారిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని జిల్లా అద్యక్ష బోడపట్ల సుదర్శన్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం మండల 3వ మహాసభ బొల్లికొండ మల్లయ్య అద్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా అద్యక్ష బోడపట్ల సుదర్శన్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ.... కల్లుగీత కార్మికుల శ్రేయస్ కొరకు మన సంఘంఆవిర్బావం 1957 నుంచి నేటి వరకు గీత కార్మికుల సమస్యలకై అనేక పోరాటాలు చేస్తున్న సంఘం కల్లుగీత కార్మిక సంఘం అన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న గీత కార్మికులందరికి రూ. 5వేలు పెన్షన్ ఇవ్వాలని, గీత కార్మికులందరికి ఉచితంగా ద్విచక్ర వాహనాలు, గీత కార్మిక నిరుద్యోగులందరికి గీతన్నబందు రూ. 10లోలు ఇవ్వాలని అన్నారు. 560జీవో ప్రకారం తాళ్ళు, ఈదులు, గిరక తాళ్లు, ఖర్జూర తాళ్ళ పెంపకానికి ప్రభుత్వ భూమి 5ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వ భూమి లేని పక్షంలో ప్రభుత్వమే కొనివ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్నఎక్స్ గ్రేషియా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ మహాసభలో నూతన మండల అద్యక్ష కార్యదర్శులుగా చావగాని ఉపేందర్, కొత్త వెంకట్‌గౌడ్, గౌరవాద్యక్షులుగా కాంపాటి బాబురావుగౌడ్‌తో పాటు మరో 16మందిని నూతన మండల కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో చామకూరి శ్రీనివాస్, అనంతల శ్రీరాములు, సొసైటీ వెంకటేశ్వర్లు, కనకటి లక్ష్మయ్య, గంధసిరి ఉపేందర్, పుల్లెంల వెంకన్న, చామకూరి మల్లయ్య,కొత్త సైదులు, వేముల యాదగిరి, కొమరం మల్లయ్య, సురిగి ఎల్లయ్య, మక్కా రవీందర్, రాజయ్య, నాగయ్య, తిరుపతయ్య, హనుమంతు, మల్లారపు శ్రీధర్, బిక్షం, బోడపట్ల సతీష్‌గౌడ్, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంటల నమోదును త్వరితగతిన పూర్తి చేయాలి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

పంటల నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర అన్నారు. గురువారంఏఇవోలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి సర్వే నెంబర్‌ను ఏఇవోలు సందర్శించి పంటల వివరాలను పక్కాగా నమోదు చేయాలని ఆయన చెప్పారు. పిఎం కిసాన్ పధకంలో ఇ-కేవైసికి రైతులు ఆధార్ నెంబర్ లింక్ చేసుకోనట్లయితే 12వ విడత పిఎం కిసాన్ డబ్బులు జమకావని చెప్పారు. అందువలన రైతులు ఇ-కేవైసికి ఆధార్ నెంబర్ లింక్ చేయించుకోవాలని చెప్పారు. మండలంలో దాదాపు 2100 మంది రైతులు ఇ-కేవైసి చేసుకోలేదని, వారిని కూడా త్వరితగతిన ఇ-కేవైసి చేయించాలన్నారు.. అనంతరం, గువ్వలగూడెంలో పంటల నమోదును పరిశీలించి రైతులతో మాట్లాడారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ధర్నా

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ పిఆర్‌టియు టిఎస్ నేలకొండపల్లి మండల కమిటి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం స్దానిక మండల వనరుల కేంద్రం ముందు ధర్నా నిర్వహించారు. అంతకు ముందు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సెప్టె ంబర్ ఒకటవ తేదీని విద్రోహదినంగా పాటిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. అనంతరం స్దానిక మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద డిటి ఇమ్రాన్‌కు వారు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పిఆర్‌టియు టిఎస్ అధ్యక్షుడు టి.రత్నకుమార్, ప్రధాన కార్యదర్శి టి.రమేష్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## 39వ రోజుకు చేరిన వీఆర్ఏల సమ్మె

*కూసుమంచి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*

మండల తహాశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేస్తున్న సమ్మె 39వ రోజుకు చేరుకుంది. ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై కూసుమంచి వీఆర్ఏలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘం మండల అధ్యక్షుడు దారా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కొంతమంది వీఆర్ఏలు మనస్థాపంతో ఆత్మహత్యాయత్నాలు చేస్తున్నారని వీటన్నీటికీ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి మాకు ఇచ్చిన హామీలైన పేస్కేలు, 55సంవత్సరంలో నిండిన విఆర్ఏల వారసులకు ఉద్యోగాలు, అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మంగలితండా గ్రామ యువత, విద్యార్థులు బానోత్ సాయి, తేజావత్ రమేష్, వినోద్, శంకర్, వెంకటేష్, నరేష్‌లు సమ్మె శిబిరం వద్దకు వచ్చి వీఆర్ఏలు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపి సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోని విఆర్ఏలు అన్వర్, రమేష్, వీరబాబు, రవి, శ్రీను, కాంతారావు, భాగ్యనాదం, ఆనిల్, మైబూబి, విజయ, మరియమ్మ, మాధవి, సుగుణ, నరేష్, వెంకన్న, భూపతి, శ్రీను, బాబు హసీనా పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి




*కూసుమంచి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ యు.ఎస్.సి.సి. సంఘం ఆధ్వర్యంలో కూసుమంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు గురువారం భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. సెప్టెంబర్ ఒకటిని పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులకు నష్టం కలిగిస్తున్న సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భోజన విరామ సమయంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యు.ఎస్.సి.సి. జిల్లా నాయకులు మండవ నర్సయ్య, గంధసిరి మల్లయ్య, మండల నాయకులు దేవరకొండ రవికిరణ్, నల్లమల ప్రభాకర్, ఎం.రాణి, సౌభాగ్య, శ్రీనివాసరావు, రవికుమార్, బాబూరావు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాల

*ముదిగొండ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం వెలువడిన అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా ర్యాంక్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు మొదటి వారంలో జరిగినటువంటి సప్లమెంటరీ పరీక్షలలో ఇంప్రూవ్మెంట్‌కి రాసిన ఎంపీసీ విద్యార్థిని గంటల ఈశ్వరి





464/470(98.72శాతం). మార్కులుగా జిల్లా స్దాయి ర్యాంకు సాధించింది. యోగానంద్ 463/470(98.5శాతం)మార్కులు సాధించి ఎంపీసీ ద్వితీయ స్దానంలో నిలిచాడు. బైపీసీ గ్రూప్ నుండి మునుగంటిసాయి 427/440 (97శాతం),రాయబారపు స్రవంతి బైపీసీ 426/440, పందిరి ఆనంద్‌కుమార్ బైపీసీ 426/440,సందీప్ కుమార్ 423/440 మార్కులు సాధించి విజేతలుగా నలిచారు. ఇంటర్ సెకండీయర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ రాసిన 34మంది విద్యార్ధుఉలలలో 33 (97శాతం)మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా ప్రథమ సంవత్సరం పరీక్ష రాసిన విద్యార్థులు 41మందిలో 37మంది (90శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

# అంతు చిక్కని తాబేలు రహస్యం!

**-తాడిచర్లలో నక్షత్ర తాబేలు కలకలం...**
**-కోట్లు కురిపిస్తాయని అంచనా వేసుకుంటున్న వైనం**
**-గ్రామంలో తిరిగి కొంతమంది విక్రయించినట్లు సమాచారం**
**-రహస్యంగా పొందుపరుస్తున్న కొనుగోలుదారులు...!**





మల్హర్‌రావు, ప్రభాతవార్త

అడవిలో లభించిన తాబేలు(నక్షత్ర ఆకారంలో)ను కొంతమందికి విక్రయించగా సదరు వ్యక్తులు కోట్లు కురిపిస్తాయేమోనని డైలమోలో పడినట్లు తెలుస్తోంది. ఈ అరుదైన వన్యప్రాణి(తాబేలు) గోల్డ్ కలర్‌లో ఉండగా కొంమంది మాత్రం ఇట్టి తాబేలుకు ఇతర రాష్ట్రాల్లో మంచి ధర పలుకుందని గుసగుసలాడుతున్నారు.

వివరాల్లోకి వెళితే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం తాడిచర్ల గ్రామంలో ఈనెల 11న అరుదైన వన్యప్రాణి(నక్షత్ర తాబేలు ఆకారంలో)ని పశు కాపారులు అబవిలో లభ్యం కావడంతో గ్రామానికి తీసుకువచ్చి కొంమందికి విక్రయించి సోమ్ము చేసుకున్నారు. కాగా ఇట్టి వన్యప్రాణి(తాబేలు) విషయంలో ఆనోటా ఈనోటా గ్రామ ప్రజలలో గుసగుసలాడుతూనే ఉంది. అసలు ఇట్టి వన్యప్రాణి విషయంలో సదరు వ్యక్తులు అంతా ధర పెట్టి ఎందుకు కొనుగోలు చేసి ఉంటారనేది ప్రశ్నార్థకంగా మిగిలి పోయింది. ఒకేసారి కోటీశ్వరులం అయిపోతా మనే అత్యాశతో సదరు వ్యక్తులు అట్టి తాబేలును పశుకాపారుల వద్ద నుండి కొనుగోలు చేసుకొని తమకు పరిచయం ఉన్న వారితో సంబంధాలు పెట్టుకొని అధిక డబ్బుకు విక్రయించి సోమ్ము చేసుకుందామని అనుకుంటున్నట్లు విశ్వస నీయంగా తెలుస్తోంది. కాగా ఈవిషయం సంబంధిత అటవీ శాఖ అధికారులకు తెలిసిందో లేదో కానీ ఈ విషయం మాత్రం గ్రామంలో దావనంలా వ్యాపించి పోయింది. కానీ సదరు కొనుగోలుదారులు మాత్రం రహస్యంగా పొంతనాలాడుతూ బేరసారాలాడుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కానీ ఇలాంటి వన్యప్రాణికి ఇంతటి విలువ ఉంటుందా అనేది అంతుబట్టని సమస్యగా మిగిలిపోవడం గమనార్హం. గతంలో కొంతమంది ఇలాంటి వేటలో పోరాడి ఓడినట్లు పలువురు చర్చించుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుం ది. ఇంతేకాకుండా ఇలాంటి వాటి నమ్మకాలతో అనేకమంది ఆస్తులను పోగొట్టుకున్న సంఘట నలు లేకపోలేదు. ఇలాంటి సంఘటనలపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి సదరు వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యవంతం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## పర్యావరణాన్ని కాపాడాలి

ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:

మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.వినాయక చవితిని పురష్కరించికొని ఆనవాయితీగా నగరంలోని వేయి స్థంభాల ఆలయంను సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొంటానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.వేయి స్థంభాల ఆలయ ఈవో ,ప్రధాన అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.వినాయక చవితి పురష్కరించుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రకృతి రక్షణ కోసం వినాయక మండపాలా నిర్వాహకులు మట్టి వినాయకుడిని పెట్టి పూజించాలన్నారు.రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలు చెరువుల్లో నిమజ్జనం చేస్తే పక్షులు, మూగజీవాలు మృతువాత పడుతున్నాయన్నారు.మనుషులకు అనేక రోగాలు వస్తాయనీ చెప్పారు,ప్రకృతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని పూజించాలని చెప్పారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నీతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని తెలిపారు.గణేషుడిని పూజించనిదే ఎలాంటి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.గణేష్‌ని పండుగ అంగరంగ వైభవంగా చేసుకోవడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని,కరోనా లాంటి రోగాలు దరి చేరవని అన్నారు.దేశ ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్టు తెలిపారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య**

ములుగు టౌన్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్, ఫారెస్ట్, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో మంజూరైన రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ప్రతిపాదనలు పంపిన వాటిని పూర్తి చేయాలని ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్ అధికారులకు సూచించారు.తాడ్వాయి మండలంలోని బందాల, పోచాపూర్, లింగాల, కొడిశాల, బీటీ రోడ్డు ఏమేరకు పూర్తయినవో వాటి వివరాలు ఈ రోడ్డు పనులు కాంట్రాక్టర్‌తో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని ఐటీడిఏ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.గతంలో మంజూరైన బిటీ రోడ్లు లింగాల నుండి బొల్లెపెల్లి వరకు వేసే రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.భారీ వర్షాల వల్ల వరదలు వచ్చిన నేపథ్యంలో ఇసుక రీచ్‌లు రద్దు చేసినట్లు తెలిపారు.పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులకు సంబంధిత అధికారులు డిక్లరేషన్ ఇవ్వాలని. త్వరలో ముఖ్యమంత్రి సందర్శించనున్నట్లు తెలిపారు.క్రీడా ప్రాంగణాలకు అటవీశాఖ భూములైన అనుమతులు ఇవ్వాలని జిల్లా ఫారెస్ట్ అధికారికి సూచించారు.జాతీయ రహదారి ఫోర్వే వే పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో అటవీశాఖ, రెవెన్యూ భూములకు సంబంధించిన రికార్డు ప్రకారం గెజిట్ అనుమతులు నివేదిక రూపొందించాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఫారెస్ట్ అధికారి ప్రదీప్ కుమార్ శెట్టి, అదనపు కలెక్టర్ రెవెన్యూ గణేష్,డీఆర్వో రమాదేవి, వివిధ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ సూచనలు పాటించాలి : సీఐ

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

వినాయకుని విగ్రహం ప్రతిష్టించువారు పోలీస్‌శాఖ సూచనలు పాటించాలని సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ముల్కనూర్ ఎస్సై ప్రవీన్ కుమార్ ఆధ్వ ర్యంలో మండలంలోని వినయాక విగ్రహ ప్రతిష్టించిన ఆర్గనైజర్స్ సమావేశంలో సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ వినాయక విగ్రహ ప్రతిష్టించువారు పోలీస్‌శాఖ అనుమతి తప్పకుండా తీసుకోవాలి ఆర్గనైజర్స్ అడ్రస్ ఫోన్ నెంబర్ పోలీస్ శాఖకు అందించాలి వివాదాస్పద స్థలాల్లో విగ్రహాలను ప్రతిష్టించకూడదు విగ్రహ ప్రతిష్టాపన ప్రాంతంలో చుట్టూ వెలుతురు ఉండేలా చూడాలి విద్యుత్ శాఖ అనుమతి తీసుకుని విద్యుత్ ఉపయోగించాలి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించకూడదు అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీస్ శాఖకు సమాచారం అందించాలి భక్తి పాటలతో మైకులు వినియోగిస్తే ఉదయం 6 గంటల నుంచి 9గంటల వరకు మాత్రమే శబ్ద కాలుష్యం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి నమాజ్ సమయంలో సౌండ్ పూర్తిగాతగ్గించాలి గణేషన మండపం వద్ద ఒక డ్రమ్ము ఇసుక ఒక డ్రమ్ము నీటిని నిలువ ఉండేలా చూసుకోవాలి గణేష్ నవరాత్రుల సందర్భంగా బలవంతంగా చందాలు వసూలుచేయరాదు కరపత్రం లాంటివి పోస్టర్ లాంటివి పబ్లిష్ చేయకూడదు నవరాత్రులు భక్తులకు భద్రత కల్పించాలి. అని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల గణేష్ మండప ఆర్గనైజర్స్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మున్నాళ్లేనా..!

**-తాత్కలిక రోడ్డుతో ప్రజల అష్టకష్టాలు**
**-శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజల వేడుకోలు**



మహముత్తారం, ఆగష్టు 31, ప్రభాతవార్త

మహముత్తారం మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మహముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వాగు గండి పడగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గండికి మొరంతో నింపి రవాణాను మెరుగు పరిచారు. కురిసిన వర్షాలకు మొరం మట్టి కుంగిపోవడంతో వాహనదారులు ప్రమాదపుటంచున ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. బుధవారం మహముత్తారం మండలకేంద్రానికి బయలు దేరిన సిమెంట్ లారీ తాత్కలిక రోడ్డుపై దిగబడింది. రోడ్డుకు గండిపడడంతో మొరం మట్టిని తాత్కలికంగా నాసిరకంగా పనులు చేపట్టడంతోనే ఇలాంటి పరిస్థితి నెలకొందని పలువురు జుగుబ్స వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రానికి ఉన్న రోడ్లు ఇలాంటి పరిస్థితి ఉంటే మారుమూల పల్లెల రహదారుల పరిస్థితి ఏంటని ప్రజలు వాపోతున్నారు. మండలకేంద్రానికి నిత్యం వాహనాలతో రాకపోకలు ఉంటాయని, ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కావున ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి శాశ్వత పనులు చేపట్టి రవాణాను సుగమనం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు.

## నారీ పురస్కారానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:

నారీ పురస్కారం కోసం అర్హులైన వారి నుండి కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం సబిత ఒక ప్రకటనలో తెలిపారు.భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక,ఆర్థిక, సాధికారత రంగాలలో కృషి చేసిన మహిళలకు నారీ శక్తి అనే జాతీయ అవార్డుతో సత్కరిస్తుందని ఈ అవార్డు రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి8,2023 న నిర్వహించి నారీ శక్తి పురస్కారం 2022 ప్రధాన ం చేయబడుతుందని అన్నారు.ఈ విషయంలో, నారీ శక్తి పురస్కారం కోసం నామినేషన్లు ఆన్‌లైన్ మోడ్ ద్వారా మాత్రమే చేయాలని,పూర్తి వివరాలకు మరియు నామినేషన్ల ఆన్లైన్ కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. అవార్డ్స్.గౌవుట్.ఇన్ పోర్టల్ లాగిన్ చేసి వివరాలకు పొందు పరచాలని,నామినేషన్లను అక్టోబర్ 31,2022 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఎం సబిత పేర్కొన్నారు.




